# శరవేగంగా ధాన్యం సేకరణ చేపట్టాలి



**రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రారంభం**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ శరవేగంగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

2లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 4, నవంబర్ 2024 | 16 పేజీలు




## కార్తీక మాసం ప్రారంభంతో

# ప్రారంభమైన శుభ ముహూర్తాలు

**ఇక ఐదు నెలలు ముహూర్తాలు**

**ఒక్కటి కానున్న వేలాది జంటలు**

**కళ్యాణ మండపాలకు పెరిగిన డిమాండ్**

**ముందస్తుగా ఫంక్షన్ హాల్స్ బుకింగ్**

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త: కార్తీక మాసం ప్రారంభం కావడంతో శుభముహూర్తాలకు వేళయింది. కార్తీక మాసానికి మించిన మాసం లేదు. ప్రతి ఒక్కరూ అధిక శాతం కార్తీక మాసంలోనే శుభముహూర్తాలకు ప్రాధాన్యత ఇస్తారు. గృహ ప్రవేశాలు, వివాహాలు తదితర శుభ ముహుర్తాలను కార్తీక మాసంలో నిర్వహించుకోవడం సర్వసాధారణం. కార్తీక మాసంలో నిర్వహించుకోవడం సర్వసాధారణం, కార్తీక మాస ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో అధికశాతం కార్తీక మాసానికే ప్రాధాన్యత ఇస్తారు. నవంబర్ నుండి 2025 మార్చినెల వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఐదు నెలల పాటు పురోమితులు మొదలుకొని వంట మాస్టర్ వరకు ప్రతి ఒక్కరూ బిజిబిజీగా ఉండనున్నారు. ఇప్పటికే ముహూర్తాల నిర్ణయించే పనిలో నిమగ్నమయ్యారు. కార్యక్రమాల నిర్వాహకులు, పురోహితులు, వ్యాపారులు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులు తమ తమ పనుల్లో బిజీబిజీగా ఉన్నారు.

2లో..

## శంకుస్థాపనకే పరిమితమైన

# గ్రామపంచాయతీ భవనం

**అద్దె భవనాల్లో కాలం వెళ్లదీస్తున్న అధికారులు**

**నూతన నిర్మాణ పనులు చేపట్టాలని నాయకుల డిమాండ్**

**అద్దె భవనంలో ఇబ్బందులకు గురవుతున్నామన్న కార్యదర్శి**

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త : జగిత్యాల మండల రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ పనులు శంకుస్థాపనకు పరిమితమైంది.గత తెలంగాణ ప్రభుత్వం 20 లక్షల నూతన గ్రామ పంచాయతీ కొరకు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో అధికారులు అద్దె భవనాల్లో కాలం వెళ్లదీస్తున్నారు.



2లో..

2లో...

## వారాంతపు సంతలో పోలీసు బలగాలపై

# మావోయిస్టుల దాడి



**ఇద్దరు జవాన్లకు గాయాలు.. ఆయుధాలు ఎత్తుకెళ్లిన నక్సల్స్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో గత 20 రోజులుగా పోలీసులు, నక్సలైట్ల మధ్య ఎలాంటి సంఘటనలు లేకుండా ఆ రాష్ట్ర ప్రజలు దండకారణ్యంలోని ఆదివాసీ గూడాల ప్రజలు, ప్రశాంతంగా నిద్రపోయారు.

# కార్తీక మాసం ప్రారంభంతో ప్రారంభమైన శుభ ముహూర్తాలు

మొదటి పేజి తరువాయి...

కార్యక్రమాల నిర్వాహకులు, పురోహితులు, వ్యాపారులు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులు తమ తమ పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఫంక్షన్ హాల్స్‌ను ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. గత నెల రోజులుగా శుభ ముహూర్తాలు లేక ఫంక్షన్ హాల్స్ ఉపయోగంలో లేవు. ప్రస్తుతము కళ్యాణ మండపాలను ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. శుభ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యే ప్రతి ఒక్కరికి డిమాండ్ పెరగనుంది. వెడ్డింగ్ ప్లానర్లు, అలంకరణ డిజైనర్లు తమతమ పనుల్లో బిజీగా మారారు. అంతేకాకుండా పురోహితులు, పెళ్లి మండపాల డిజైనర్లు, మెహంది డిజైనర్లు, ఫోటోగ్రాఫర్లు, క్యాటరింగ్, వంట మాస్టర్లు, మంగళ వాయిద్యాలు వాయించేవారు. ఐదు నెలల పాటు బిజీగా గడపడంతో పాటు ఉపాధి దొరుకుతుంది. ఫంక్షన్ హాల్స్ కూడా డిమాండ్ బాగా పెరిగింది. ఒక వివాహ శుభ కార్యము నిర్వహిస్తే 20,000 వేల రూపాయల నుంచి ఖర్చు ప్రారంభించి వేల రూపాయల్లో ఖర్చు చేస్తున్నారు. కొన్ని ఫంక్షన్ హాల్స్‌లో వివాహాల నిర్వహణకు లక్షల్లో ఖర్చు అవుతుంది. అయినప్పటికి ఖర్చుకు వెనకాడకుండా కార్యక్రమాల నిర్వహణకు ముందుకొస్తున్నారు. శుభ ముహూర్తాలు నవంబర్ నెలలో 3, 7, 8, 13, 14, 17, 22, 23, 25, 28, 29 తేదీలలో శుభ ముహూర్తాలు ఉన్నాయి. డిసెంబర్ మాసంలో 3, 4, 5, 9, 9, 11, 14, 15 తేదీలలో ముహూర్తాలు ఉన్నాయి. 2025వ సంవత్సరం జనవరి 31 నుంచి ముహూర్తాలు ప్రారంభమై మార్చి వరకు ఉన్నాయి. ఫిబ్రవరిలో 2, 7, 8, 13, 14, 16, 20, 22, 23 తేదీలలో ముహూర్తాలు ఉన్నాయి. మార్చిలో 1, 6 తేదీలలో మంచి ముహూర్తాలు ఉన్నట్లు పురోహితులు పేర్కొన్నారు. ఉగాది తర్వాత నూతన తెలుగు సంవత్సరాది పంచాంగం ప్రకారం ముహూర్తాలను నిర్ణయిస్తారు. ఇది ఇలా ఉండగా ముహూర్తాల సీజన్ బడా వ్యాపారులకే కాకుండా చిరు వ్యాపారులకు కూడా మంచి అవకాశం బ్యాండు మేళంతో పాటు డీజే వారికి ఉపాధి దొరుకుతుంది. షాపింగ్ మాల్స్‌తో పాటు గోల్డ్ షాప్‌లో బంగారు ఆభరనాలు అమ్మకాలు భారీగా జరగున్నాయి. ఫంక్షన్ హాల్స్ ముందుగానే బుక్ చేసుకోవడంతో కొందరికి దొరకని పరిస్థితి ఏర్పడింది. వివాహాల సీజన్ ప్రారంభం కావడంతో వస్త్రాలు, బంగారము తదితర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెంచారు. ముందుగానే ఫంక్షన్ హాల్స్ బుకింగ్ చేసుకోవటంతో దొరకని వారు దేవాలయాల ప్రాంగణాల్లో, కొందరు ఇళ్లవద్దే వివాహాలు నిర్వహిస్తున్నారు. కొద్ది రోజులుగా శుభముహూర్తాల కోసం ఎదురుచూస్తున్న వారు కార్తీక మాసం ప్రారంభంతో ముహూర్తాలు మొదలవడంతో అంతా బిజీ అయ్యారు.

# శరవేగంగా ధాన్యం సేకరణ చేపట్టాలి





మొదటి పేజి తరువాయి...

ఎల్లారెడ్డిపేట మండలం పదిర, ముస్తాబాద్ మండలం చికోడు, చిప్పలపల్లి, గూడెం, నామాపూర్, గంభీరావుపేట మండలంలోని గోరింటాల, జగదాంబ తండా, రాజేశ్వర్ నగర్, దమ్మన్నపేట, గజసింగవరంలోని ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం వచ్చిన ధాన్యం సేకరణను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యం సేకరణకు ఇప్పటికే 222 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని వెల్లడించారు. ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం సరిగా ఉన్న ధాన్యం సేకరణ మొదలు పెట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధానన్యాన్ని విక్రయించి మద్ధతు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్‌కు రూ.2320, సాధారణ రకానికి క్వింటాల్‌కు రూ.2300 ఉందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ జిల్లా పౌరసరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌరసరఫరాల శాఖ మెనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, ఆయా మండలాల తహశీల్దార్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులున్నారు.

# చత్తీస్‌ఘడ్ వారసంతలో.. పోలీసు బలగాలపై మావోయిస్టుల దాడి

మొదటి పేజి తరువాయి...



ఆదివారం ఒక్కసారిగా చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సుక్మా జిల్లాలోని జాగరగుండ వారసంతలో విదులు నిర్వర్తిస్తు_న్న పోలీస్ జవాన్లపై, అక్కడే మాటు వేసి ఉన్న మావోయిస్టు నక్సల్స్ ఒక్కసారిగా కత్తులతో పోలీసు జవాన్లపై దాడి చేసి, ఇద్దరిని గాయపర్చి, వారి వద్ద ఉన్న రెండు ఆయుధాలను ఎత్తుకెళ్లినట్లు సుక్మాజిల్లా పోలీసులు వెల్లడించారు. ప్రతి ఆదివారం వారసంత ప్రాంతంలో నిత్యవసరాల కొనుగోలుకు అనేక ప్రాంతాల నుండి అక్కడికి వచ్చే ప్రజల భద్రత కోసం, ఆ ప్రాంతంలో పోలీస్ క్యాంపులో ఉన్న భద్రత పోలీస్ జవాన్లు సైతం ప్రతి వారం అక్కడికి వస్తారన్న విషయాన్ని వారి కదలికలను పసిగట్టిన మావోయిస్టు నక్సల్స్, పక్కా సమాచారంతో కత్తులతో దాడి చేసినట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ దాడి సంఘటనలో కరాటం దేవ, సోది కన్న అనే ఇద్దరు జవాన్లకు గాయాలు అయినట్లు సుక్మా జిల్లా ఎస్పి కిరణ్ చౌహాన్ వెల్లడించారు. నక్సల్స్ దాడిలో గాయపడిన జవాన్లకు ప్రథమచికిత్స అందించిన అనంతరం మరింత మెరుగైన వైద్యం కోసం, హెలికాప్టర్ ద్వారా జిల్లా కేంద్రానికి పోలీసులు తరలిస్తున్నట్లు పోలీసు అధికారి తెలిపారు. ఈ దాడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని జాగరగుండ వారసంత మార్కెట్‌లో దాడికి పాల్పడిన నక్సల్స్ కోసం పోలీస్ పార్టీ ప్రత్యేక బలగాలు, ముమ్మరంగా పరిసర ప్రాంతాలలో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. వారసంత అంగడిలో దాడికి పాల్పడింది, మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల పనే అయి ఉంటుందని, పోలీస్ అధికారులు పేర్కొంటున్నారు. ఏదిఏమైనప్పటికి ప్రశాంతంగా ఉన్న దండకారణ్య ప్రాంతంలో ఒక్కసారిగా మావోయిస్టు నక్సల్స్ వారి ఉనికి చాటుకునేందుకు పోలీసులపై దాడి చేయడాన్ని చత్తీస్‌ఘడ్ పోలీస్ యంత్రాంగం జీర్ణించుకోలేకపోతుంది. ఎక్కడైన ప్రతికార సంఘటన జరిగే అవకాశం లేకపోలేదని, ఆ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.

# శంకుస్థాపనకే పరిమితమైన గ్రామపంచాయతీ భవనం

మొదటి పేజి తరువాయి...

అరిగెల శ్రీకాంత్ బిజెపి 252 బూత్ కమిటీ అధ్యక్షులు.శెట్టి రవి 254 బూత్ కమిటీ అద్యక్షులు కందులు శేఖర్ నాయకులు మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ పనులు వెంటనే చేపట్టాలని ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులను స్పందించి గ్రామ పంచాయతీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కుమార్,ఆవేదన వ్యక్తపరుస్తూ అద్దె భవనాలతో ఇబ్బందులకు గురవుతున్నాం అని నూతన గ్రామ పంచాయతీ శంకుస్థాపన చేసి చాలా రోజులు అయినప్పటికీ ఎలాంటి పనులు చేపట్టకపోవడం అద్దె భవనంలో ఉండడం వల్ల సంబంధిత ఫైల్స్ అటు ఇటు మోయడం గ్రామ సభలు ఏర్పాటు చేయడం లాంటివి ఇబ్బందిగా మారింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా నాయకులు గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలపై.. ఆశావాహుల జోరు...!

## -పల్లెల్లో మొదలైన ఎన్నికల సందడి

## - ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తంటాలు

*శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 03:*

గ్రామపంచాయతీల ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఆశావాహుల్లో జోరు కనిపిస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేస్తరో అనే టెన్షన్ ఆశావాహుల్లో రోజురోజుకు పెరుగుతోంది. గ్రామాలలోని ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. గ్రామాలలో కులం, యువజన సంఘాల మద్దతు కూడగట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలలో విజయం సాధించేందుకు ఎంత ఖర్చయినా సిద్దమంటున్నారు. శాయంపేట మండలంలోని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఏ క్షణమైనా ప్రకటన చేయవచ్చన్న వార్తల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల్లో పోటీ చేయడంపై జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తాజా మాజీ సర్పంచులు పోటీ చేసేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తుండగా ఆశావాహులు మాత్రం తాము పోటీ చేయనున్నామంటూ గ్రామాల్లో ప్రచారం చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. శాయంపేట మండలంలో 24 గ్రామపంచాయతీలతో మొత్తం సుమారు 50 వేలకు పైన ఓటర్లు ఉన్నారు.




**– ప్రధాన నాయకుల కళ్లెం...**

తాము పోటీ చేసేందుకు పార్టీ పెద్దల అనుమతి ఉండాలంటూ ఆశావహులు వారిని కలిసి విన్నవించుకుంటున్నారు. తమ బలం నిరూపించుకునే ప్రయత్నాల్లో పోటీ పడుతున్నారు. తమ వద్దకు వచ్చే కార్యకర్తలను పార్టీల ముఖ్య నాయకులు మాత్రం సముదాయిస్తూ ఆశావాహుల జోరుకు కళ్లెం వేసేందుకు పలు విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో రిజర్వేషన్లు ప్రకటించిన సమయంలో వచ్చేసారి కూడా ఇవే రిజర్వేషన్లు ఉంటాయని ప్రకటించిన విషయం తెలిసిందే. మారిన స్థితిగతుల నేపథ్యంలో రిజర్వేషన్లు మారవచ్చని, కులగణన చేస్తే కేటగిరీల వారీగా రిజర్వేషన్లు స్వల్పంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని పంచాయతీ స్థాయి నాయకులు చర్చించుకుంటున్నారు.

**– అభివృద్ధిపై గ్యారంటీ వాగ్దానాలు చేస్తూ...**

తమను గెలిపించుకుంటే గ్రామాలలో అభివృద్ధి చేస్తామంటూ గ్యారంటీల వాగ్దానాలతో ఆశావాహులు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యమైన నాయకులతో, పెద్ద మనుషులతో జోరుగా విందు సమావేశాలు చేసి అభివృద్ధిపై గ్యారంటీ వాగ్దానాలు చేస్తూ సర్పంచ్‌గా, వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు సిద్దమవుతున్నారు. ఆశావాహులు తమ బలాబలాల అంచనాల్లో నిమగ్నమవుతున్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించడం, సాయంత్రం వేళలో మద్యం పార్టీలు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటివల్ల మనోడెవరు పరాయివాడెవరో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఆశావాహులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమ తమ గ్రామాల్లో ఎన్నికల హడావిడి ప్రారంభమైందని, ప్రతి రోజు పార్టీలు గుట్టుగా నడుస్తున్నాయని, మరికొందరు ఆశావాహులతో పాటు గ్రామస్తులు చర్చించుకోవడం గమనార్హం.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు

## -ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఘనస్వాగతం

*హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి అనసూయ సీతక్కలు మడికొండకు చేరుకోగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావిణ్య, డాక్టర్ సత్యశారద, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిదులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె డాక్టర్ నిఖితారెడ్డి–డాక్టర్ అవినాష్‌రెడ్డిల వివాహానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు. మడికొండలోని సత్యసాయి గార్డెన్స్‌లో నిర్వహించిన డాక్టర్ నిఖితారెడ్డి–డాక్టర్ అవినాష్‌రెడ్డిల వివాహ వేడుకకు హజారైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంతులు నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆశీర్వాదాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఎర్రజెండాను మరింత ఎరుపెక్కే విధంగా పని చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

అమరవీరులు చూపిన బాటలో పయనిస్తూ ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కే విధంగా మనమందరం పని చేయాలని, అలా పని చేసినప్పుడే మనం అమరవీరులకు ఇచ్చే గౌరవమని సిపిఐఎంఎల్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అన్నారు. అమరవీరుల సంస్మరణ సభలలో బాగంగా రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉన్న అమరుడు కత్తెరమల్ల పోచన్న స్మారక స్థూపం వద్ద సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు గూడూరి వైకుంతం అధ్యక్షతన ఆదివారం సభ జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధన కోసం మనమందరం పునరంకితంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు గూడూరి వైకుంతం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, తీగుట్ల రాములు, పెండ్యాల ఓదెలు,



కలువల రాయమల్లు, గుండ్ల పోశం తదితరులున్నారు.

## గుడి కమిటీ కోడ్‌తో పే షీ రికవరీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



టెక్నికల్ సమస్యతో ఎఐటియుసి చందా గుడి కమిటీ కోడ్‌తో పే షీట్ రికవరీ జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి బోనస్ చెల్లింపు సందర్భంగా ఎఐటియుసి యూనియన్‌కు కార్మికులు చందాలు ఇచ్చారని, చందాలు ఇచ్చిన కార్మికులకు, ఉద్యోగులకు ఎఐటియుసి కృతజ్ఞతలు తెలిపింది. చందా వసూలు కోసం ఎఐటియుసి యూనియన్ నాయకులు, కార్యకర్తలు కార్మికుల దగ్గరకు వచ్చి ఆర్తరైజేషన్ తీసుకోవడం జరిగిందని, కార్మికులు ఇచ్చే చందాలతోనే కార్మిక హక్కులపై పోరాటం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులను మోసం చేసి చందా రికవరీ చేశారని ఎఐటియుసిపై కొన్ని సంఘాలు చేస్తున్న ఆరోపణలను ఎఐటియుసి ఖండించింది. కార్మికుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం నీతిగా, నిజాయితీ చేస్తుందని, ఎన్నికల సందర్భంలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నామని ఎఐటియుసి పేర్కొంది.

## జువ్వాడి సూర్యరావుకు నివాళులర్పించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైకోర్టు జడ్జి శ్రీదేవి తండ్రి ధర్మపురి టెంపుల్ మాజీ చైర్మన్ జువారి సూర్యరావు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలిసిన అనంతరం మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్ జనశక్తి పార్టీ తెలంగాణ అధ్యక్షులు వికాస్ హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్‌కు చేరుకోవడం జరిగింది. అనంతరం మాజీ మంత్రి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

## అనుమతి లేకుండా ఎలా రికవరీ చేస్తారు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కార్మికుల అనుమతి లేకుండా అక్టోబర నెల జీతంలో ఒక్కొక్కరికి 500 చొప్పున టెంపు పేరుతో రికవరీ చేసిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మంద నరసింహా రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికుని అనుమతితో అతని జీతం నుంచి యూనియన్ చందా కొరకు 1875 యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలి తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్తఓ రికవరీ చేయడం యాజమాన్యానికి తగదని పేర్కొన్నారు. ఎవరైతే ఆర్తరైజేషన్ రికవరీ కొరకు అనుమతించ లేదో యాజమాన్యమే పూర్తి తనిఖీ చేసుకొని వారందరికీ వెంటనే మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, ఇలాంటి విషయాలలో ఇండస్టీయల్ రిలేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు.

## జగిత్యాలలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకుల అరెస్టు

**- రిమాండ్‌కు తరలింపు**

**- పట్టణ టౌన్ సిఐ వేణుగోపాల్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఆదివారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ముగ్గురు యువకులు ఓ స్కూటీలో గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. నిందితులైన బాలెపల్లి గ్రామానికి చెందిన జక్కుల మధు, వెంగళాయిపేటకు చెందిన రాచర్ల వంశీ, కుక్కలగూడూర్ గ్రామానికి చెందిన నలిమెల వినోద్‌లను అదుపులోకి తీసుకొని విచారించామని తెలిపారు. తక్కువ ధరకు ఇతర ప్రాంతాల నుండి గంజాయిని తీసుకువచ్చి పట్టణం, పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు, రాచర్ల వంశీపై గతంలో రెండు గంజాయి కేసులు నమోదు అయ్యాయని, నలిమెల వినోద్‌పై గతంలో ఏడు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. గంజాయి తరలించినా విక్రయించినా సేవిస్తూ పట్టుబడిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గంజాయి విక్రయిస్తున్న వారి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## అమరవీరుల అశయసాధనకు కృషి చేయాలి

గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త



భూమికోసం, భుక్తి కోసం దేశ విముక్తి కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల స్పూర్తితో క్రీయాశీలక పోరాటాలు చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు అనురాధ, మండల వెంకన్నలు పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆదివారం రాత్రి ఎన్డీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ రాసూరి యాకన్న స్మారక బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు. భారత విప్లవోద్యంలో ప్రజల కొరకు పోరాడిన వారు ఎందరో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగం చేసి పేద వర్గాలకు అండగా నిలిచారన్నారు. వారిని స్మరించుకునే లక్ష్యంతోనే సంస్మరణ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ బహిరంగ సభలో జిల్లా కార్యదర్శులు గౌని ఐలన్న, బండారి ఐలన్న, సబ్‌డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు తిరుపతమ్మ, ఇఫ్టూ, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మహిళా మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన వడ్లూరి కొమురమ్మ (60) మతిస్థిమితం లేక ఎన్ని మందుల వాడిన తగ్గకపోవడంతో అక్టోబర్ 30న ఇంట్లో పురుగుల మందు తాగింది. జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళి చికిత్స చేయించి మెరుగైన వైద్యంకై ఎంజిఎం హస్పటల్ కు తీసుకెళ్ళారు. ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందిందని భర్త వడ్లూరి రాజయ్య ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ అనుమండ్ల కిషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోత్కపల్లి ఎస్ఐ జి. అశోక్ రెడ్డి తెలిపారు.

## వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో వసతి గృహ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ఈ చార్జీలు ఈనెల 1 నుండి అమలులోకి వచ్చాయని తెలిపారు. పెరిగిన చార్జెస్‌కి అనుగుణంగా నూతన మెనూ ఏర్పాటు గురించి తల్లిదండ్రుల నుండి సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, రమేష్, లక్ష్మినర్స య్య, సభ్యులు భాగ్య, లాస్య, స్వప్న, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, సిబ్బంది కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :

మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిరుపేదలకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 153వ వారంకు చేరుకుంది. ఈ ఆదివారం ముమ్మిడివరం బాలయోగీశ్వరుల జన్మదినం సందర్భంగా రౌతు నర్సింహారావు, సివిల్‌కాంట్రాక్టర్ భద్రాచలం అభిశ్రీ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు సిద్ధి శేఖర్, రాజేశ్వరిల ఆర్థిక సహాయంతో 400ల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. ఈ మహత్కార్యానికి ప్రతీ ఒక్కరూ తమ శుభాకార్యాల సందర్భంగా ముందుకొచ్చి చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, అన్నదాతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీల అమలుకై చేసే పాదయాత్రను విజయవంతం చేయండి

**-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్**



**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర రైతు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న జగిత్యాల జిల్లా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం నుంచి జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయం వరకు పాదయాత్ర చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల స్పష్టం చేసిన నేపథ్యంలో ఎండపల్లి మండలం నుంచి ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో పొందు పర్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ వాటిని సంపూర్ణంగా అమలు చేయడంలో విఫలమైందని వాటిని సంపూర్ణంగా అమలు చేయాలని ఆకాంక్షిస్తూ వాటి అమలుకై అధికార పార్టీపై ఒత్తిడి తెచ్చేందుకు గాను పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పాదయాత్రకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, తాజామాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావులు పాల్గొననున్నారని బిఆర్ఎస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి రెండు పథకాలు మినహా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాల్లో రైతు భరోసా కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని మిగితా రెండు పథకాల ఊసేలేదని బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు రాజోజి భూమయ్య

**కోరుట్ల, ప్రభాతవార్త**



దాదాపు రెండు దశాబ్దాలకు పైగా ఉత్తమ ఉపాధ్యాయునిగా నిబద్ధత కలిగిన నాయకునిగా రాజోజి భూమయ్య అందించిన సేవలు అనిర్వచనీయమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్‌లు పేర్కొన్నారు. ఇటవలే ఉద్యోగ విరమణ పొందిన ఆయనను ఎస్టీయూ జగిత్యాల జిల్లా శాఖ వివిధ మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలోకి రాకముందు సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేసి ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో ఉపాధ్యా యునిగా ఎంతో మందిని ఉన్నత విద్యావం తులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత భూమయ్యకే సొంత మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిరంచ రవీందర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు తిరుపతిరెడ్డి, జిల్లా బాధ్యులు కత్తి రాజన్న, పాలెపు శివరామకృష్ణ, రాజేష్, రవూఫ్, అకీల్ అహ్మద్, మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు నల్ల సాయికుమార్, నల్ల రాజ్‌కిరణ్, వెంకటరత్నం, నరేష్, ప్రవీణ్, కృష్ణ, రాజశేఖర్, రాజన్న, మహేష్, రమేష్, శ్రీనివాస్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# విధి వంచించిన దంపతులకు అండగా సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్

**భీమారం,ప్రభాతవార్త :** భీమారం మండల కేంద్రానికి చెందిన చిలివేరి జమున–శంకర్ దంపతులు పక్షవాతం బారినపడి 4 ఏండ్లుగా అవస్థ పడుతున్న సమాచారాన్ని గల్ఫ్ ఉద్యమ నాయకులు గుగ్గిళ్ల రవిగౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,టిపిసిసి గల్ఫ్ కన్వీనర్,భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, అలాగే భీమారం మండల కేంద్రానికి చెందిన నాయకులు,యువకులతో కలిసి ఈ రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి ఆరోగ్య ఆర్థిక పరిస్థితి గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. నరేష్‌రెడ్డి వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద రూ.5 వేలు అందిస్తూ, అలాగే వారి పరిస్థితి గురించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని, అట్లాగే భవిష్యత్‌లో దోసిలి ఫౌండేషన్ ద్వారా మరింత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మన్నెగూడెం మాజీ సర్పంచ్ తేలు నరేష్,గుగ్గిళ్ల రవిగౌడ్, బక్కూరి నరేష్, ముంజ కిషన్, దువాస రామకృష్ణ, హైమ్మద్, లక్ష్మిపతి గౌడ్, శేఖర్, గంగరాజాం, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

**- మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున బస్ డిపో వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో టిఎస్ 16 యూఎ 0006 నెంబర్ గల లారీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడును తీసుకవెళ్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై లారీ డ్రైవర్‌ను విచారించగా.. కథలాపూర్ నుండి దొంగతనంగా ఇసుకను తీసుకొస్తున్నామని, ఇసుకను తీసుకొని పోయి నిజామాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నామని తెలియ పరచగా అట్టి డ్రైవర్‌ను, లారీ యజమానిని అదుపులోకి తీసుకున్నట్లు, లారీని తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ వారికి అప్పగించినట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ యజమాని, డ్రైవర్‌లపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.




## నూతన, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానించిన సంఘ సభ్యులు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



డీఎస్సి 2024 లో ర్యాంకు సాధించి నూతన ఉపాధ్యాయునిగా నియామకమైన తౌటి మౌనిక, ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన శాతాల నర్సయ్య, పులి రమేష్, పిట్టల రాజేందర్, ఈరా రవీందర్‌లను ఆదర్శ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాచమల్ల సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఖాదీ ఆవరణలో హనుమాన్ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచమల్ల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తి విద్యార్థులకు గొప్ప మలుపునిచ్చే వృత్తిగా పనిచేసి తల్లిదండ్రులకు, కుల సంఘానికి విలువ నిచ్చే విధంగా పనిచేసి ఉపాధ్యాయుని వృత్తిలో ఎందరికో ఆదర్శంగా నిలువాలని సూచించారు. విద్య నేర్పిన ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు గౌరవ తెచ్చే విధంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు సురేష్, కార్యదర్శి బాలకిషన్, కోశాధికారి సత్యస్వామి, సంతోష్, రాసమల్ల చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2000–03సంవత్సరం బీ–కామ్ డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 21సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా ఆ సమయంలో చేసిన పనులను, మధుర స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపన్యాసకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు క్యాతం వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, పూర్వ విద్యార్థుల సంఘ కార్యవర్గ సభ్యులు ప్రసాద్, రమేష్, పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ, హన్మండ్లు, బూర్ల నరేష్, రాము, తిరుపతిరెడ్డి, గీత, వినీల, సంధ్య, సుభాషిణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మధురికకు కాకతీయ నందీ అవార్డు

**కోరుట్ల, ప్రభాతవార్త**



అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ పదో వార్షికోత్సవ సందర్భంగా కాకతీయ పురస్కారాల పేరుతో ఏర్పాటు చేసిన అవార్డును పట్టణంలోని అల్లమయ్యగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిక అందుకుంది. ఈ అవార్డును అంజలి మీడియా చైర్మెన్ కమిశెట్టి రాజు, ఆర్గనైజర్ కూచన నాగజ్యోతి ఆధ్వర్యంలో కాకతీయ నందీ అవార్డును హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెల్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డు పొందడం ఆనందంగా ఉందని, కరోనా సమయంలో తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు అందజేసిన అంజిలి మీడియా గ్రూప్, టీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కథలాపూర్, ప్రభాతవార్త**

ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం లిమిటెడ్ సిరికొండ గ్రామ పరిధిలోని పీపీసీ తక్కళ్లపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ వైస్ చైర్మెన్ బత్తుల నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించుకునే రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేం ద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తోట చౌదరి, భూపెల్లి లత, సీఈఓ రాంప్రసాద్, సిబ్బంది కొండయ్య, శేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి కులగణనలో అందరూ పాల్గొనాలి

**- బిసిలకు 60 శాతం రిజర్వేషన్ కల్పించాలి : భార్గవరాం**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఎన్నో దశాబ్దాలుగా అణిచివేతకు గురవుతున్న బిసిలను ఓట్ల రూపంలో మాత్రమే అన్నిపార్టీలు వాడుకుంటున్నారని వారి యొక్క హక్కులను కాలరాస్తూ ఇన్నాళ్ల మోసం చేశారని ఎన్నో ఏళ్లుగా బిసి సమస్యలపై పోరాటం చేస్తున్న బిసి నాయకులు పోరాటానికి ఫలితంగా ప్రభుత్వం బిసి కులగణనకు అంగీకరించిందని అందువల్ల ప్రతి ఒక్కరు కులగణనలో పాల్గొనాలని అధికారులు వచ్చిన ప్పుడు తమ యొక్క వివరాలు నమోదు చేసుకోవాలని బిసి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఒరగంటి భార్గవరాం పిలుపు నిచ్చారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దేశవ్యాప్తంగా బిసి కులగణన చేపట్టి బిసి రిజర్వే షన్లను పెంచాలని కోరారు. చట్టసభలలో ఉన్న బిసి ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలు,రాజ్యసభ సభ్యులు బిసిలకు జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపడం లేదని గ్రామ పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు రెండు సార్ల కంటే ఎక్కువసార్లు పోటీ చేయడానికి అవకాశం ఇవ్వకుండా చట్టసభలలో బిల్లులు పెట్టాలని అప్పుడే అన్ని వర్గాల వారికి చట్టసభల్లో ప్రవేశించే అవకాశం దక్కుతుందని అన్నారు.60 శాతం ఉన్న బిసిలకు 60 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.సాధారణ ఎన్నికలు ఇతర ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించి చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించలేదని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బిసి డిమాండ్ల నెరవేర్చడానికి చట్టసభల్లో బిల్లుపెట్టి బిసి సమాజానికి న్యాయం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్,బిసి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, నాయకత్వంలో బిసి కుల గణన ముందుకు సాగుతుందని ఆశిస్తున్నామన్నారు. బిసిలు ఐక్యంగా ఉండి పోరాడినప్పుడే హక్కులు సాధించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బంగుడవు తిరుపతి,జిల్లా కార్యదర్శి కాళ్ల రాజయ్య,కందుకూరు తిరుపతి,సాన స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కులగణనకు సహకరించాలి

**టిబిసి జెఎసి అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ప్రభుత్వం ఈనెల 6 నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ కులగణన సర్వేకు రాజకీయాల కతీతంగా అన్నిపార్టీలు,బిసి,కుల సంఘాలు సహకరించాలని టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలో టిబిసి జెఎసి కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలు,గురుకులాల్లో డైట్,కాస్మెటిక్ చార్జీలు పెంపు పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ 10 రోజుల పాటు బిసి వర్గాల అభ్యున్నతి కోసం కొనసాగునున్న కుటుంబ సర్వేలో సర్వే చేస్తున్న ఉపాధ్యా యులకు సిబ్బందికి సహకరించి కుటుంబంకు సంబంధించిన వివరాలు ఎలా అందజేయాలో వివరించారు. సర్వేలో 59 ప్రధాన,19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయని, ఆధార్‌కార్డు, రైతులయితే ధరణి పాస్‌బుక్,స్థిరాస్తి,చరాస్తి వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.సర్వేలో కుటుంబీకుల ఫోటో లు తీయరని,ఎలాంటి పత్రాలు తీసుకోరని, కుటుంబ యజమాని ఉండి అందరి వివరాలు చెబితే సరిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్య క్షుడు సింగం భాస్కర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్ముల ప్రకాష్ రావు,జిల్లా కార్యదర్శి ములస్తం శివప్రసాద్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు పుప్పాల నర్సిం గారావు,జగిత్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్న అందుకున్న కిషన్‌రెడ్డి

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేంద్రరెడ్డిచే అవార్డుల ప్రధానం**

**-జగిత్యాల జిల్లాకు 6గురికి ప్రధానం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అంజలీ మీడియా గ్రూప్ అందరి టివి 10వ వార్షికోత్స వం సందర్భాన్ని పురస్కరించుకొని కాకతీయ నంది పురస్కారాల పేరిట అవార్డులను పలు రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రధానం చేశారు.వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిలో జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డికి జాతీయ సేవారత్న,బుగ్గారంకు చెందిన డాక్టర్ నక్క రాజుకు కాకతీయ మహానంది,జాతీయ సేవా రత్న,ట్రాక్ సింగర్‌గా మాన్యం రవికుమార్‌కు కాకతీయ నంది,గాండ్ల మధురిమకు జాతీయ సేవా రత్న,పడాల మమతకు కాకతీయ నంది,చింత సుధీర్‌కు కాకతీయ నంది,కోరుట్ల గణేష్‌కు జాతీయ సేవా రత్నలు అవార్డులు అందుకున్నారు.హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో అంజలీ మీడియా ఛైర్మన్ కామిశెట్టి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జంగ రఘువీర్‌గౌడ్,కూచన నాగజ్యోతి,బాబామియా,నక్క జితేందర్,జీవన్,తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండలానికి జాతీయ సేవరత్న విద్యారత్న అవార్డులు

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలానికి జాతీయ రత్న సేవారత్న రెండు అవార్డులు చేరుకున్నాయి.చందాయ్యపల్లె గ్రామానికి చెందిన ఎన్నం కిషన్‌రెడ్డికి జాతీయ సేవారత్న బుగ్గారం గ్రామానికి చెందిన డాక్టర్ నక్కరాజుకు జాతీయ సేవా విద్యా రత్నాలు అవార్డులు అందుకు న్నారు.అంజలి మీడియా గ్రూప్ అందరి టివి పదవ వార్షికోత్సవం సందర్భంగా కాకతీయ మహానంది పురస్కారాల పేరిట ఏర్పాటు చేసిన అవార్డుకు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ఎన్నం కిషన్‌రెడ్డికి జాతీయ సేవా రత్న అవార్డు,డాక్టర్ నక్కరాజుకు విద్యారంగంలో ,ఆధ్యాత్మిక రంగంలో చేస్తున్న సేవల గాను జాతీయ సేవారత్న,జాతీయ విద్యా రత్న అవార్డులు వరించాయి.శనివారం రోజు హనుమకొండలోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో అందుకోనున్నారు.ఈ సందర్భంగా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన పలువురు ఎన్నం కిషన్‌రెడ్డి,నక్క రాజులను అభినందించారు.




## నూతన కార్యవర్గం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీశక్తి గణపతి సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ (హౌసింగ్ బోర్డు) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బి.నరేష్,గౌరవ సలహాదారులుగా గాజోజు శివకుమార్,చందు,బండ స్వామి,రంగు రాజయ్య,అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా శీలం ప్రవీణ్,ఉపాధ్యాక్షులు ఉప్పలంచ శ్రీనివాస్,తిరుపతిగౌడ్,పొన్నం నరేందర్,సహాయ కార్యదర్శులుగా కడమండ రాజ్‌కుమార్,రాచర్ల ప్రవీణ్,ప్రవీణ్‌రెడ్డి,కోశాధికారిగా సింహరాజు సూర్య నారాయణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తుమ్మనపల్లి భాస్కర్,దువ్వాసి ప్రభాకర్,ప్రచార కార్యదర్శిగా గద్దల హరికృష్ణ,సాంస్కృతిక కార్యదర్శులుగా బోరగళ్ల సాయి,గాజోజు విజయ్‌కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని వికెబి గార్డెన్‌లో ఆదివారం శారద విద్యానిలయం ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ముప్పై సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆట పాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఇరవై మంది ఉపాధ్యాయులను శాలువా మేమెంటోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గద్దల కిరణ్,సిరిపురం శ్రీనివాస్,పెండెం మహేందర్,లవంగ రాజేందర్,మోగులోజు ప్రవీణ్,రాచర్ల భూషణ్,చంద శ్రీనివాస్,రాగిల్ల వెంకటేష్,తిరుపతి, అజిత్, కడకుంట్ల జగదీశ్వర్,కరబూజ రవీందర్,దొంతుల ప్రవీణ్,బోగ ప్రవీణ్, కట్లకుంట శంకర్,ముల్క శైలజ,అంబటి మాధవి,శిరీష,శశికళ,సుచిత్ర రోజ పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల విలువగల ఎల్‌వోసి అందజేసిన ప్రభుత్వ విప్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్.అనారోగ్యంతో బాధపడుతున్న గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన లంబ శృతికి ఆపరేషన్ నిమిత్తం ఆర్థికసాయం కోసం ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకురాగా వెంటనే స్పందించి రూ.2.50 లక్షల విలువగల ఎల్‌వోసి మంజూరు చేపించి తండ్రి మల్లయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్‌కు,స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిష్టంపేట రమేష్‌రెడ్డి,కిష్టంపేట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- కాంగ్రెస్ కార్యకర్తలు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి**

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్







ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పైన జగిత్యాల జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ దేశంలో అనేక విధాల మార్పులతో పాటు దేశాబివృద్దికి ఇందిరాగాంధీతో మొదలు కొని నేటి వరకు నూతన, సంస్కరణలు, ప్రాజెక్టు నిర్మాణం ఆర్థిక అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యపాత్ర ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు రైతాంగ సమస్యలపై వారి అభివృద్ధికై నిరంతరం పాటు పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా రైతు ఉద్యోగుల సంక్షేమం కోసం నూతన పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు ఆరు గ్యారెంటీలు అమలుకు సాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ఇతర ఎమ్మెల్యేలను చేర్చుకోవడంతో పాతవారికి అనేక ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగు తుందని ఇట్టి విషయం కాంగ్రెస్ అదిష్టానం సమాలోచన చేయాలని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ఆది శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంత మంది పేదవారు ఉన్నారు. అర్హులైన ఎంత మంది పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందు తున్నాయి. వంటి తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ కుటుంబ సర్వే ఈనెల 6వ తేది నుండి ప్రారంభం కావడం జరుగు తుందని, అధికారులే నేరుగా ఇంటి ఇంటికి వచ్చి ఆకుటుంబానికి సంబం ధించిన వివరాలను సేకరించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి, ఖచ్చితమైన వివ రాలను ఇవ్వాలని, దాని వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పేదవారికి అట్టడగు వర్గాల వారికి అండగా ఉంటుందన్న సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా మనం కష్టపడాలని ప్రతి కార్యకర్త కష్టసుఖాల్లో వారికి తోడుగా మేము ఉంటామని ఈ సందర్భంఆ తెలిపారు. అనంతరం రాష్ట్రంలో విద్యార్థులకు కాస్మోటిక్ ,మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు చర్యలు

**-రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**

ప్రభాతవార్త- సుబేదారి:



వరంగల్ మహానగరాన్ని రెండవ రాజదానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి పొంగేటేటి శ్రీనివాస్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, కేటీఆర్ నాగరాజు, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా. సత్యశాదర, పి. ప్రావీణ్యతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళిబండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి మాడ విధులను పరిశీలించి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం 158 కోట్లు మంజూరు చేసిందని, బొంది వాగు నాలా భద్రకాళి నాలా భద్రకాళి క్యాష్మెంట్ ఏరియాలలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్‌ను మంత్రి పరిశీలించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నిజాంబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని, ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయలేని ఎగవేత సర్కారు

**-తెలంగాణ ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి**

**-బిజెపి శాసన సభ పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి:

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎగవేసారని బిజెపి శాసనసభ పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్డులో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై ద్వజమెత్తారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి, జిల్లా నాయకులు తోపుచర్ల మధుసూదన్‌రావు, కందగట్ల సత్యనారాయణ, నర్మెట్ట శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజల్లో ఆనందం కరువైందని అన్ని వర్గాలోనూ చీకటే తప్ప వెలుగు మచ్చుకైనా కానరావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి ఇప్పుడు ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు ఎగవేత రేవంత్‌రెడ్డిగా మారారు. సిఎం చెప్పినట్టు ఆనందం, వెలుగులు వచ్చింది రేవంత్‌రెడ్డి కుటుంబానికి కోటరీకి తప్ప సామాన్యులకు కాదన్నారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే కాకుండా 11 నెలల పాలన కాలంలో తెలంగాణను భ్రష్టుపట్టించిన తీరును, రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రధాని మోదిజీ దేశ ప్రజలకు తెలియజేయడంతో హస్తం పార్టీకి వణుకు పుట్టింది. హైకమాండ్ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీజీ చేసిన వాఖ్యలు అవస్తావాలు, అపోహలంటూ కౌంటర్ ఇవ్వడం తెలంగాణలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను కప్పిపుచ్చే దుర్మార్గపు చర్య అన్నారు. బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు హామీలను అమలు చేయలేక ఎగవేతలు సర్కారుగా మారిందని ముఖ్యమంత్రి పేరును ఇప్పుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అని కాకుండ ఎగవేతల రేవర్‌రెడ్డి అని ప్రజలు పిలుచుకుంటున్నారన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త :



యమద్వితీయ పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీయమధర్మరాజు ఆలయంలో ఆదివారం అర్చకులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి మన్య సూక్తం, ఆయుష్య హోమం, హారతి, మంత్రపుష్పం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీయమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మినరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో వసతి గృహ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వసతి గృహాలు, గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. ఈ చార్జీలు ఈనెల 1 నుండి అమలులోకి వచ్చాయని తెలిపారు. పెరిగిన చార్జెస్‌కి అనుగుణంగా నూతన మెనూ ఏర్పాటు గురించి తల్లిదండ్రుల నుండి సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, రమేష్, లక్ష్మినర్స య్య, సభ్యులు భాగ్య, లాస్య, స్వప్న, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు, సిబ్బంది కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్

**-బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధినే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అమలు కానీ 420 వాగ్ధానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో దుమ్ముగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రేగా కాంతారావు పాల్గొని మాట్లాడుతూ ... భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుందని, తెలంగాణ నుంచి కేసిఆర్ పేరును ఎవ్వరూ విడదీయలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మానే రామకృష్ణ, సాగి శ్రీనివాసరాజు, రేసు లక్ష్మి, కణితి రాముడు, ఎం.డీ. జానిపాషా, బొల్లి వెంకట్‌రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను చిన్న చూపుచూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - రైతులకు మద్ధతుగా రోడ్డుపై బిజెపి రాస్తారోకో

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్న పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందని బిజెపి మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండలం పదిరే గ్రామం వద్ద బస్టాండ్ ముందు కామారెడ్డి-సిరిసిల్ల రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో నాయకులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై వడ్లు పోసి నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడమే కాకుండా కొట్టుకుపోయిన దుస్థితి ఉందని అన్నారు. ఎప్పుడు వర్షం కురిసి ధాన్యం తడిసి ముద్దవుతుందోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రాస్తారోకో సమాచారం అందుకొనిఎల్లారెడ్డిపేట



తహశీల్దార్ రామచందర్, సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఫోన్‌లో రైతులతో మాట్లాడి 24గంటల్లో వడ్లను తరలిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కాగా రహదారి రాస్తారోకో నిర్వహించడంతో సుమారు గంట పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, బిజెపి నాయకులున్నారు.

# అరు గ్యారెంటీలను అమలు చేయకపోతే అడ్డుకుంటాం

## - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు విషయంలో కాంగ్రెస్ తప్పుదోవ పట్టిస్తుందని బిఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి అన్నారు. అదివారం నిర్వహించిన సమావేశంలో రవి మాట్లాడుతూ ప్రజలకు అరు గ్యారెంటీలు పేరు చేప్పి గద్దెనెక్కి 11 నెలల నుండి కాలయపన చేస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అముల చేసిన పథకాలన్ని తుంగ లో తోక్కి కాంగ్రెస్ ప్రభుత్వ హామిలు అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో యువత నిరుద్యోగులను రైతులను వృద్దులను పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నికల మేనిపెస్టోలో వంద రోజులలో వృద్దులకు 4000 ఫించన్ రైతు భరోసా, రైతులకు రుణామాఫి మహిలలకు తులం బంగారం, ఇచ్చిన 420 హామిలు అమలు చేయడం లేదని అన్నారు. ప్రజల సంక్షేమ పథకాలు ఇచ్చిన హామిలు అమలు చేసే అంత వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడం



జరుగుతుందని అన్నారు .ఈ కార్యరకమంలో శ్రీనివాస్, వెంకటేష్, అనిల్ , సాయి, దేవరాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుల్లారెడ్డి వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని శాంతినగర్‌లో ఏఐఎఫ్‌టియు న్యూ కార్యలయంలో పుల్లారెడ్డి 40వ వర్ధంతి వేడుకలను నాయకుడు సోమిశెట్టి దశరథం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంలో పూల్లరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం దశరథం మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి సమస్యలు పరిష్కరించిన నాయకుడు అని అన్నారు. అనగారిన వర్గాల కోసం దేశ వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసిన వీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు అంజనేయిలు, ముత్తంగి వసంత, బొద్దుల శ్రీహరి, రాములు, సత్తయ్య, దేవదాస్, రాజేశం, అనసూర్య, త్రివేణి, సురేఖ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో జరిగే సేవదళ్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



హైదరాబాద్‌లో జరిగే సేవదళ్ శతాబ్ది ఉత్సవాలను జిల్లా నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సేవాదళ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 20న హైదరాబాద్‌లో జరిగే సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలకి పెద్ద ఎత్తున తరలిరావాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్, జిల్లా ప్రధాన కార్యాదర్శి మహేష్ రాజేశం, రమేష్, లక్కం బాబు, వాసు, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట ధర్నా విజయవంతం చేయాలి

## పవర్‌లూం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ముషం రమేష్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పవర్ లూం కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకం కార్మికులు వెంటనే అందజేయాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సిఐటియు కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో ముషం రమేష్ మాట్లాడుతూ పవర్‌లూం కార్మికుల అత్మహత్యల నివారణకు కొరకు నిరంతరం ఉపాధి కల్పించాలని అపెరల్ పార్కులో వర్కర్‌టు ఓనర్ షెడ్‌లు కార్మికులకు అందించాలని అన్నారు. వడ్లు గోదాంలకు సెస్‌కు అందించడం నిరసనగా ఈ నెల 4 చేనేత జౌళిశాఖ కార్యలయంలో ఎదుట దర్న విజయవంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను అదుకోవాలని అన్నారు. కార్మికులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, రమేష్, రవి, రమేష్, సత్యం, శ్రీకాంత్, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు .






# ఉదారత చాటుకున్న బిఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్

## - మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తన ఉదారతను చాటుకున్నారు బిఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్. తంగళ్ళపల్లి మండలం గోపాల్రావుపల్లె గ్రామానికి చెందిన సగ్గుపాటి వినోద్ అనారోగ్యంతో మృతి చెందగా, మృతుని కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి, 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండు ప్రేమ్ కుమార్, రమేష్, బాబు బాలయ్య, నరసయ్య, మల్లయ్య తదితరులున్నారు.

# హర్షం వ్యక్తం చేసిన విద్యార్థినీలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



గురుకుల విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడం పట్ల తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు హర్షం వ్యక్తం చేశారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వం విద్యార్థినీలకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కళాశాల ప్రిన్సిపాల్ రెహాన ఇఫ్రాత్, వైస్ ప్రిన్సిపల్ అనూష, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# చౌడాలమ్మ ఆలయానికి భూమిపూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం సముద్రాలింగాపూర్ గ్రామంలోని చౌడాలమ్మ ఆలయానికి ఆదివారం భూమిపూజ చేశారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎక్కలదేవి మహేష్ యాదవ్, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ మోతే రాజిరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కిషన్‌గౌడ్, అంజయ్య యాదవ్, కుంటయ్య యాదవ్, తిరుపతి యాదవ్, కిషన్ యాదవ్, అనిల్ యాదవ్, మధు యాదవ్, భూమయ్య యాదవ్‌లతో పాటు సంఘ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పదవికి వన్నె తెచ్చిన... తెలంగాణ దిశ, దశ నిర్దేశకుడు కొదండరాం



కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నాటి ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన తెలంగాణ రాష్ట్రాన్ని, దోపిడి దారుల ప్రబంద హస్తాల నుండి రక్షించి, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు నిధులు, నియమకాలు, నీళ్ల ప్రజల దరి చేర్చేందుకు రాష్ట్ర సాధనకు ముందుండి దిశ, నిర్ధేశం చేసిన తెలంగాణ ఉద్యమ ముద్ద బిడ్డ, ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించి, ఆ పదవికి వన్నె తెచ్చారని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వచ్చిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కొదండరాంకు ఒడితల ప్రణవ్, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు, పల్కాల ఈశ్వర్‌రెడ్డి, జెఎసి ఉద్యమకారుడు వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, హామాలీ సంఘం నేత గుంటి సామ్రాజ్యంలు ఘనంగా సా ్వగతం పలికి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశేశంగా తరలివచ్చిన సామాజిక కార్యకర్తలను ఉద్దేశించి ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల రెక్కల కష్టంతో సంపాదించుకున్న తెలంగాణ పదేళ్లపాటు కాకుల, గద్దల పాలై, విధ్వంసానికి గురైందని ప్రణవ్ అన్నారు. నాటి ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతం నష్టపోయిన నీళ్లు, నియమకాలు, నిధులు తెలంగాణ ప్రజల దరి చేర్చేందుకు 10నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మద్దు బిడ్డ ప్రొఫెసర్ కొదండరాం ముందు నిలిచి, కాంగ్రెస్ పాలనను ప్రజలకు చేరువవ్వడానికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కొదండరాం మాట్లాడుతూ ఉద్యమాల పురటిగడ్డ హుజురాబాద్ ప్రాంతానికి రావడం సంతోషంగా ఉందన్నారు. పోరాడిన సాధించుకున్న తెలంగాణ 10ఏళ్ల పాటు విధ్వంసం జరిగితే, 10నెలల్లో జరిగిన విధ్వంసానికి మార్గం చూపిస్తున్నామని కొదండరాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిని ఉద్యమకారులను ఇనాటి ప్రభుత్వ హాయంలో వారికి సమూచిత స్ధానం అందిస్తున్నామని ఆయన అన్నారు. విద్యారంగానికి రాష్ట్రంలో అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు విద్యావంతులైన వారికి, ప్రొఫెసర్ అరగోపాల్, సూరపెల్లి సుజాతలాంటి వాళ్లను విద్యాశాఖ అడ్వైజరీ బోర్డులో నియమించామని, ఆకునూరి మురళి, పిఎల్ విశ్వేశ్వర్‌లాంటి విద్యావంతులను విద్యాకమీషన్‌లో నియమించామని కొదండరాం అన్నారు. అంతేకాకుండా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల ఆధునికరణకు సుమారు రెండున్నర కోట్ల రూపాయలను కేటీయించామని కొదండరాం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలు జరుపుకోవడానికి వీలుగా గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిపోయిన అంబేద్కర్ భవన నిర్మాణ పనులను, తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కొదండరాం హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి జమ్మికుంట, హుజురాబాద్ హాస్పిటల్స్‌కు అభివృద్ధి పనులకు 15లక్షల రూపాయల చొప్పున ఇప్పటికే కేటాయించడం జరిగిందన్నారు. సర్కారు దవాఖానాలో వైద్యుల కొరత ఉన్నది నిజమేనని, దానికి సంబందించి ఇప్పటికే కరీంనగర్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందన్నారు. త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామని ఆయన అన్నారు. ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలను ప్రత్యేక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించే వారికి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో పాత్రికేయులకు ఇచ్చిన నివేశ స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కొదండరాం హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు, ఎల్ఐసి సిబ్బందికి అన్యాయం జరిగిందని, అలాంటి మోసాలు మరోమారు జరగకూడదనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామని, కొదండరాం అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ జెఎసి నేతలు సదానందం, రవీందర్, శంకర్, గంగుల రాజిరెడ్డి, ఏ నర్సింగ్‌లతో పాటు వేలాది మంది పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2 జిఎంగా బాధ్యతలు స్వీకరించిన బండి వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎంగా బండి వెంకటయ్య ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేట్ ఎస్టేట్స్ జిఎంగా విధులు నిర్వహించి ఇటీవల ఆర్జీ 2కు బదిలీ కాగా ఈ మేరకు ఆయన బాధ్యతలను చేపట్టారు. ముందుగా జిఎం ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిఎం బండి వెంకటయ్యను ఏరియాలోని అధికారులు, సిఎంఓఎఐ ప్రతినిధులు కలిసి శాలువాలు కప్పి, పూలబొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణిలోనే ఆర్జీ 2 ఏరియాను ముందుకు వరుసలో నిలిపి, సంస్థ అబివృద్ధిలో ఆర్జీ 2 కీలక పాత్ర పోషించేందుకు కృషి చేస్తానని, ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ ప్రతినిధి నర్సింహులు, అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం సంతోష్ కుమార్, వికేపి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రు, ఏరియా ఇంజనీర్ నరసింహ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, వికేపి మేనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, సిహెచ్‌పి ఎస్ఇ సదానందం, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, నిమ్ ఇన్‌ఛార్జి ఎస్డీఎం హుస్సైనీ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# మ్యాట్రిమోనీలో ఫేక్ ప్రొఫైల్‌తో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా మోసగాళ్ల అరెస్ట్

**- వివరాలను వెల్లడించిన రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ డీఎస్పీ వెంకట రమణ**

**ముత్తారం, ప్రభాతవార్త:** మ్యాట్రిమోనీలో ఫేక్ ప్రొఫైల్‌తో అందమైన అమ్మాయిల ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ అబ్బాయిలకు రిక్వెస్ట్‌లు పెడుతూ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా మోసగాళ్లను అరెస్ట్ చేసినట్లు రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ డీఎస్పీ వెంకట రమణ తెలిపారు. ముత్తారం మండలం హరిపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాకు చెందిన ఎర్ర వెంకట నాగరాజు, హరిపురం గ్రామానికి చెందిన రామంచ సౌజన్య అనే ఇద్దరు భార్య భర్తలను అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. 05.10.2024న మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మోసగాళ్ల చేతిలో చిక్కుకొని 17లక్షల రూపాయలు మోసపోగా, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకొని ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమమూర్తితో కలిసి పరిశోధన ప్రారంభించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులద్దరిని ముత్తారం మండలంలోని హరిపురం గ్రామం వద్ద పట్టుకొని విచారించినట్లు తెలిపారు. వీరిద్దరూ తెలుగు మ్యాట్రిమోనీ డాట్ కామ్ వెబ్‌సైట్‌లో వారి సెల్‌ఫోన్ నెంబర్‌తో అమ్మాయిల పేరిట ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేసి వేరే అందమైన అమ్మాయిల ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ అబ్బాయిలకు రిక్వెస్ట్‌లు పెట్టారని, ఎవరైతే వాటికి స్పందిస్తారో వారి నుంచి మోసపూరితంగా అమ్మకు ఆరోగ్యం బాగాలేదని, ఆసుపత్రిలో ఉందని, ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు కావాలని మాయ మాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. దీంతో వీరిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. ప్రజలు మ్యాట్రిమోనీ డాట్ కామ్ వెబ్‌సైట్‌లో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే రిక్వెస్ట్‌లకు స్పందించవద్దని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ డీఎస్పీ వెంకట రమణ సూచించారు.

# కామన్ స్కూల్ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలుపరచాలి







**ప్రాథమిక పాఠశాలలో ఉపాధాయులకు టీచర్ ఎమ్మెల్సీలో ఓటు హక్కు కల్పించాలి**

**టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్‌కుమార్ డిమాండ్**

**నూతనం జిల్లా కార్యవర్గం నియామకం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కామన్ స్కూల్ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలుపరచాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) 3వ జనరల్ కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక డిసిఇబి కార్యాలయంలో జగిత్యాల జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు బోగ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని,ప్రస్తుత ప్రభుత్వం బదిలీలు,పదోన్నతులు ఉపాద్యాయుల నూతన నియామకం మినహాయిస్తే మిగిలిన అన్ని విషయాల్లో గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తోందని 5డిఎలు పెండింగ్‌లో ఉండగా ఒక్క డిఎ మాత్రమే మంజూరు చేసిన తీరు ఉద్యోగ ఉపాద్యాయులను తీవ్ర నిరాశ నిస్పృహలకు గురిచేసిందని ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగానే ఉద్యోగ ఉపాద్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు ఒకే విధమైన విద్య కావాలని అది కామన్ స్కూల్ విద్యావిధానం ద్వారానే సాధ్యమవుతుందని ప్రాథమిక తరగతులలో మాతృబాషలో విద్య ఉండాలని,ప్రాథమిక తరగతుల్లో తరగతికి ఒక ఉపాద్యాయుడిని నియమించి మౌలిక వసతులు కల్పించాలని ఆటల కొరకు పిఈటి టీచర్‌ను నియమించాలని అన్నారు.ప్రాథమిక పాఠశాలల ఉపాద్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును కల్పించాలని దానికి కావాల్సిన చట్ట సవరణ కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇట్టి జనరల్ కౌన్సిల్ సమావేశంలో టిపిటి ఎఫ్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా కార్యవర్గం అధ్యక్షులుగా కొక్కుల రామచంద్రం,ప్రధాన కార్యదర్శిగా ఎడ్లగోవర్ధన్,ఉపాద్యాక్షులుగా సిహెచ్‌వి.సత్య ప్రకాష్,సిహెచ్ సత్యం,గండి రాజయ్య,ఎలిగేటి సంజీవరాణి,కూరగాయల చంద్రశేఖర్,చింత మోహన్ ప్రసాద్,రాచమల్ల మహేష్,పాక కుమారస్వామి, జిల్లా కార్యదర్శులుగా పి.రాజనర్సయ్య, వేముల సుధాకర్,పొన్నం శ్రీనివాస్,పిన్నంశెట్టి శివరంజని,గుడిసె రమేష్, కాచర్ల నాగరాజు, ఎక్కలదేవి రవి,ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి.సత్యస్వామి, సభ్యులుగా ఆర్మూర్ భీమరాజు,ఎ.రాజమల్లయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులుగా లావుడ్య రాజయ్య,ఎండి ఫక్రుద్దీన్, ఎల్.మంజుల, రాష్ట్ర కౌన్సిలర్లుగా కొలుగూరి కిషన్‌రావు,బోగ రమేష్, గొడుగు రఘుపతియాదవ్,పి.కల్పన తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు అధికారిగా రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, పరిశీలకులుగా లక్ష్మయ్యయాదవ్‌లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఫెడరేషన్ నాయకులు సూద రాజేందర్, నాగేంద్రం, రవీంధర్, వివిధ మండలాల బాధ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కటుకం గణేష్‌కు జాతీయ సేవారత్న అవార్డు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** సామాజిక వేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు జాతీయ సేవారత్న 2024అవార్డు అందుకున్నారు. అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ 10వ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కాకతీయ మహానంది -2024అవార్డుల ప్రధానోత్సవం హన్మకొండలో జరిగింది. చైర్మెన్ కామిశెట్టి రాజు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలకు రక్తదానం చేయించడంలో ముందున్న కటుకం గణేష్‌ను అవార్డుతో సత్కరించామన్నారు. అన్నిదానాల కన్న రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చన్నారు.



# తబితాను సందర్శించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలోని తబితా ఆశ్రమాన్ని సింగరేణి ఆర్జీ 1జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించారు. పిల్లలతో కాసేపు సరదాగా గడిపి పిల్లలందరికీ స్వీట్లు, చాక్లెట్స్, కేక్‌లు, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పిల్లలకు అన్ని రకాలుగా తమవంతు సహాయ, సహకారాలుంటాయని తెలిపారు.



# ఇండియన్ గ్రాండ్ మాస్టర్ అర్జున్‌కు సత్కారం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త :** ప్రపంచ చెస్ ఒలంపియాడ్‌లో ద్వితియ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన ఇండియాన్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ అదివారం కరీంనగర్ జీనియస్ అకాడమీ వ్యవస్థాపకులు అనుకుమార్ ఘనంగా శాలువతో సత్కరించారు. భారత నెంబర్ వన్‌గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 3వ చదరంగంలో అర్జున్ ఆటలో 2800 రేటింగ్ నమోదు చేసి తొలిసారి స్వగృహంకు జీనియస్ చెస్ ఆకాడమీ వ్యవస్థాపకులు మాట్లాడుతూ చెస్‌లో భారత్ ను నెంబర్ వన్‌గా నిలుపడమే తన లక్ష్యమని అన్నారు. భవిష్యత్తులో మెరుగైన కోచింగ్ తీసుకొని చెస్ రాణించాలని అన్నారు. ప్రతి క్రీడాకరులు ముందుకు రావాలని అన్నారు. అర్జున్ ఇండియా నంబర్ వన్‌గా ప్రపంచ మూడో స్థానంలో ఉండడం తెలంగాణకి గర్వకారణమని అన్నారు. తెలంగాణకు పేరు తీసుకరావాలని అన్నారు. కనకయ్య, జ్యోతి, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, డిఈఓ లకు హైకోర్టు నుండి నోటీసులు జారీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈవో) సిహెచ్‌వివిఎస్ జనార్ధన్ రావుకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికేట్లు, పుట్టిన తేది, సేవా పుస్తకం (సర్వీస్ బుక్), డిఈవో కార్యాలయానికి మంజూరు కాపాడిన నిధులు, తీర్మానాలు, యూసీలు, ప్రభుత్వ వాహనం నెంబర్, పెట్రోల్/డిజీల్ బిల్లు రశీదులు, పాఠశాలల సందర్శన (టూర్ డైరీ) తదితర అంశాల పై సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా కోరగా సంవత్సరాలుగా నిర్లక్ష్యం కనబరిచిన విషయం విదితమే. దీనిపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు, టిజి బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాం రాజయ్య డిఈవోఓ, కలెక్టర్ ల నిర్లక్ష్యం పై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. దీంతో స్పందించిన తెలంగాణ హైకోర్టు జడ్జీ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈవో) కరీంనగర్ సిహెచ్‌వివిఎస్ జనార్ధన్ రావుకు, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం లకు నోటీసులు జారీ చేశారు. కోరిన ఆర్‌టిఐ సమాచారం 90 రోజులలో ఇవ్వాలని తాజాగా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దాదాపు రెండు సంవత్సరాల నుండి ఆర్‌టిఐ (సమాచార హక్కు చట్టం) ను డిఈవో జనార్ధన్ రావు తుంగలో తొక్కుతూ ఉండడం గమన్వారం. నేటి వరకు సమాచారాన్ని అందించకపోవడంతో రాష్ట్ర హైకోర్టు తగు సూచనలు చేసింది. కరీంనగర్ జిల్లా పమేలా సత్పతి, డిఈవో సిహెచ్‌వివిఎస్ జనార్ధన్ రావు, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం లకు హైకోర్టు నోటీసులు జారీ అయ్యాయి. సంవత్సరాల తరబడిగా సహ చట్టం ద్వారా సమాచారాన్ని ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన కరీంనగర్ డిఈవో జనార్ధన్ రావు, జిల్లా కలెక్టర్ లపై చర్యలు తీసుకోవాలని, తగు విధంగా జరిమానా ఇప్పించాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం రాజయ్య హైకోర్టు జడ్జీ (న్యాయమూర్తి) ని కోరారు.

## నా..బలం..బలగం ఉపాధ్యాయులు

**రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు**

**మండల ట్రస్మ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**



**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులే నాబలం బలగం అని వారు లేకుంటే నేనులేనని రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఆదివారం మానకొండూర్ మండల ట్రస్మ శాఖ ఆధ్వర్యంలో ఓ కళ్యాణమండపంలో ప్రైవేట్ పాఠశాలల ఆత్మీయ సమ్మేళనం మండల అధ్యక్షుడు ఏ.రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షుడు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు పాల్గొన్నారు. ముందుగా మండల ట్రస్మా ఆధ్వర్యంలో యాదగిరి శేఖర్‌రావుకు ఘనంగా పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. కరోనా విపత్కర సమయంలో రాష్ట్ర ట్రస్మ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు తమవంతుగా బియ్యం, నగదును అందజేసి వారిని ఆదుకున్నామని గుర్తుచేశారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రభుత్వం రూ.20లక్షల భీమా అందజేయాలని డిమాండ్ చేశారు. నాకు గౌరవాన్ని హోదాను కల్పించింది ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులే అన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమగెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. అనంతరం యాదగిరి శేఖర్‌రావుకు మండల ట్రస్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మండల ట్రస్మశాఖ మద్దతు యాదగిరి శేఖర్‌రావుకే అని ఉపాధ్యాయులు, పాఠశాలల కరస్పాండెంట్లు హామీ ఇచ్చారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ట్రస్మ శేఖర్‌రావు చేతులమీదుగా ఘనంగా సన్మానం చేశారు. ట్రస్మా టౌన్ అధ్యక్షుడు నరేష్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సురేందర్, మానకొండూర్ మండల అధ్యక్షుడు ఏ.రవీందర్, రంగు శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, దుంపటి శ్రీనివాస్, విజయ, డి.పరశురాములు, హకీం, మండల ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ సుగుణాకర్‌ను పరామర్శించిన జివిఆర్, నారదాసు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మానకొండూర్ మాజీ జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్ తల్లి ఎడ్ల రాధమ్మ (85) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు, నారదాసు లక్ష్మణరావు, ఊటూరు సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు సతీష్, బిఆర్ఎస్ నేతలు సుగుణాకర్‌ను పరామర్శించి సానుభూతి తెలిపారు.




# నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం గింజ కటింగ్ కానివ్వను

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** పాదయాత్రలో నేను ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నంతవరకు రైతుల ధాన్యాన్ని గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండలంలోని నర్సాపూర్, నారాయణపల్లి,ర్యాకేల్‌దేవ్‌పల్లి,రాములపల్లి గ్రామాల్లో ఎలిగేడు సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లు దేయమని చెప్పి కొనుగోలు చేయకుండా మోసం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులపై కపట ప్రేమ చేపటం విడ్డూరంగా ఉందన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ అందజేస్తామన్నారు. రైతులు తమ బాధ్యతగా తేమగా ఉన్న వడ్లను వరి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని సూచించారు.సెంటర్లలో నిర్వాహకులు రైతులను మోసం చేయాలని చూస్తే తీవ్ర పరిణామలు ఉంటాయని హెచ్చరించారు.రైతులు యాసంగి పంటను ముందుగా వేసి మార్చి,ఏప్రిల్ లో కురిసే అకాల వర్షాలకు ఇబ్బందులు పడకుండా ముందుగా పంటలను నాట్లు వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకుడు సంతోషరావు,మాజీ ఉపసర్పంచ్ వెంకేటేశ్వరరావు, కొత్తిరెడ్డి, అశోక్‌రెడ్డి, పర్శారాములుగౌడ్, రంగు శ్రీనివాస్‌గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి,బూర్ల సత్యం, వెంకటేష్‌గౌడ్, పుల్లారావు, శ్రీనివాస్,మహేందర్,పొట్యాల రమేష్,సహకార సంఘం సీఈవో కేశెట్టి విక్రములతో పాటు రైతులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త





## ఓదెల మల్లన్న సన్నిధీలో భక్తుల సందడి

**ఓదెల, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి ఆదివారం కావడంతో పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి అభిషేకాలు, పట్నాలు, బోనాలు, పట్టు వెంట్రుకలు, కోడెను కట్టుటతో పాటు ఇతర మొక్కులను చెల్లించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లిఖార్జున స్వామి అని భక్తుల నమ్మకం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో సుధాకర్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.

## అర్చకుడు, పర్యవేక్షకునికి మధ్య గొడవ

**- ఈఓ ముందే అర్చకులను ఆలయ ఉద్యోగులు**

**పట్టించుకోవడం లేదని నిలదీసిన అర్చకుడు**



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు లోపలికి రావాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సోమేశ్వర స్వామి వద్ద విధులు నిర్వహస్తున్న అర్చకుడు మధ్యాహ్నం భోజనానికి వెళ్లి ఆలయంలోకి రావడానికి వస్తే అన్ని ద్వారాలకు తాళాలు వేసి ఉండటంతో పర్యవేక్షకునికకి ఫోన్ చేసి తాళాలు తీయమంటే తీయకపోగా పైగా ఆగ్రహం వ్యక్తం చేశాడని నిరాశకు లోనయ్యారు. దీంతో మడితో ఉన్న అర్చకులు సాధారణల లైన్‌లో నుంచి ఆలయంలోకి చేరుకున్న అర్చకుడు ఈఓ ముందే సూపరింటెండెంట్‌ను నిలదీశాడు. కొద్ది సేపు ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అక్కడే ఉన్న ఏఈఓ శ్రీనివాస్ సముదాయించి పంపడంతో వివాదం సద్దుమణిగింది. అర్చకులను భక్తులు వెళ్లే సాధారణ లైన్‌లో వెళ్లమంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మడితో ఉన్నప్పుడు అందర్నీ తాకుకుంటూ వెళ్లాలంటే ఇబ్బందులు ఉంటాయని వాపోతున్నారు. ఇకనైనా అర్చకులకు ప్రత్యేక ద్వారం ద్వారా ఆలయంలోనికి అనుమతించేలాచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## స్వప్నకృష్ణకు నేషనల్ అవార్డు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** హైదరాబాద్‌కు చెందిన ఆరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆద్వర్యంలో స్వర్గీయ లయన్ ఎ.కృష్ణకుమారి స్మారకార్థం కళా,సాహిత్యం ,సినీమా,సేవారంగాలకు చెందిన నిష్ణాతులైన వారిని గుర్తించి జాతీయస్థాయి పురస్కారాలను అందిస్తుంది. కరీంనగర్ జిల్లాకు చెందిన కాసనగొట్టు స్వప్నకృష్ణ సాహిత్య విభాగంలో జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. నవంబర్ 3 అదివారం ఈ ఆవార్డును హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లయన్ ఎ.విజయకుమార్,విశ్రాంత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రజనీ,తెలుగు వన్ అధినేత కంఠంనేని రవిశంకర్ చేతుల మీదుగా ఈ ఆవార్డును అందుకున్నారు. స్వప్నకృష్ణను బంధువులు, స్నేహితులు అభినందించారు.



# ఎమ్మెల్సీ కొదండరాంకు ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మికుల వినతి పత్రం

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా ఆర్టీసీలో ఏళ్ల తరబడి ఉద్యోగాలు చేసి, రిటైర్మెంట్ అయిన కార్మికులకు రావల్సిన జీతభత్యాలు, చిరకాల అపరిశికృత సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు తొలిసారిగా వచ్చిన ఎమ్మెల్సీ కొదండరాంకు, ఆర్టీసీ కార్మిక రిటైర్మెంట్ సంఘం నాయకులు వేల్పుల ప్రభాకర్, ఆర్ చారీల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఆర్టీసీలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కార్మిక సంఘాలను రద్దు చేసి, ఆర్టీసీ కార్మికుల స్వేచ్ఛను కాలరాసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కార్మిక కుటుంబాలు చరిత్రలో లేకుండ చెరిపివేసారని వారు పేర్కొన్నారు. హుజురాబాద్ గడ్డపై పుట్టి పెరిగిన భారత స్వర్గీయ మాజీ ప్రదాని పీవి నర్సింహారావు పేరున హుజురాబాద్‌ను, పివి జిల్లాగా ప్రకటించాలని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో మాట్లాడాలని, జెఎసి సంఘం ఆధ్వర్యంలో కన్వీనర్ సదానందం, వేల్పుల రత్నంలు మరో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వకీల్ తిరుపతి, పల్కాల ఈశ్వర్‌రెడ్డి, ముక్కెర రాజు, ఎం రవీందర్, ఏ నర్సింగ్, రాజిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# స్వచ్ఛదనం - పచ్చదనం పై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం మాన్వాడ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం కళా ప్రదర్శన ఇచ్చారు. చెట్లు మానవజాతి మనుగడకు మూలం కావున ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, బట్ట సంచులను వాడాలని, మన ఇంటి చూట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని, అదే విధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై చక్కని పాట పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదే విధంగా సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, అనుముల శిరీష, గ్రామ సెక్రటరీ రాజశ్రీ, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ ఆలయానికి నూతన కడప

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ఆదివారం వేద పండితులు సాగర్ ఆధ్వర్యంలో నూతన కడప కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కల్వకోట అరుంధతి రాజేశ్వర్ దంపతులచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ ప్రజలు, భక్తులు హజరై గ్రామ దేవతకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

# ప్రజా సంఘాల మండల కన్వీనర్ గా కొప్పుల శంకర్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రజా సంఘాల సమన్వయ కమిటి హుజురాబాద్ మండల కన్వీనర్ గా కొప్పుల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా కదిరే రమేష్, ఎండి. అజ్జు, తొర్రి కొమురెల్లి, మల్లు మధు, నక్కకొంకట చంద్రయ్య, ప్రతాప శ్రీనివాస్, రాచపల్లి సారయ్య, బొరగాల క ుమార్, ఇమ్మడి శ్రీకాంత్, మోరె స్వామి లు ఎన్నికయ్యారు.



# మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం మర్లపేట మాజీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడడంతో చేయి విరిగింది. ఆయన యోగక్షేమాలను తెలుసుకోని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెన్నెల రమణా రెడ్డి, బిసి సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు జంగం అంజయ్య, ముదుగంటి సురేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా ముందుకు సాగాలి

**- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా ముందుకు సాగాలని, సమాజానికి దిక్సూచిగా నిలబడాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి బంధంపల్లిలో ఆదివారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవి చంద్ర, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపుల్లో విబేధాలున్నా పార్టీలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధులను నాయకులు ఘనంగా సత్కరించారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షులు తొగరి సురేష్, నాయకులు ఎడ్ల రవి, డాక్టర్ రాజ్‌కుమార్, అనిల్, కిషన్, బాలకృష్ణ, రాజేందర్, తోట కాంతయ్య తదితరులున్నారు.



# హుజూరాబాద్ వార్త

## పట్టభద్రుల ఓటర్ గడువును పెంచాలి

**ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



పట్టభద్రుల ఓటర్ గడువును పెంచాలని ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికల ఓటర్ నమోదు గడువు కార్యక్రమాన్ని పెంచాలని ప్రధాన ఎన్నికల అధికారిని ఒక ప్రకటనలో కోరారు. పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నప్పటికి ఇంకా కూడా కొంత మంది పూర్తిస్థాయిలో ఓటర్ గా నమోదు చేసుకోలేదని, ఓటర్ నమోదు శాతాన్ని పెంచే విధంగా ఉండేందుకు గడువును నవంబర్ 6 నుండి మళ్ళీ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణు యాదవ్, జగదీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించిన డిప్యూటీ తహశీల్దార్ యాదగిరి

రుద్రంగి, ప్రభాతవార్త.



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా మొదటి విడత హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే హౌస్ లిస్టింగ్ ప్రక్రియను డిప్యూటీ తహశీల్దార్ యాదగిరి, ఆర్ఎస్ఐ నవీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యాజమానులతో మాట్లాడుతూ సర్వే వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్యూమరేషన్ బ్లాక్ నెంబర్ 0017/బి సందర్శించి ఎన్యూమరేటర్‌కు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఎన్యూమరేటర్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సేవకుడిగా పని చేస్తా

**- ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి**

**- నరేందర్ రెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా పని చేస్తానని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ప్రైవేట్ లెక్చరర్స్‌తోపాటు ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న నిరుద్యోగుల సమస్యలను రూపుమాపుతానని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల అభ్యున్నతే నా ఎజెండాగా ముందుకు పోతానని, ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీస గౌరవ వేతనం అందేలా కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనతోపాటు విద్యారంగ అభివృద్ధికి పట్ట భద్రుల సంక్షేమానికి కృషి చేస్తానని, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలకు ప్రభుత్వంతోమాట్లాడి ఇప్పిస్తానని అన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవీ కేవలం రాజకీయాలకే వాడుకున్నారే తప్పా పట్టభద్రులకు ఒరిగిందేమీ




లేదని అన్నారు. పనికి తగ్గ వేతనంతోపాటు హెల్త్ కార్డులు, మినిమమ్ బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, ప్రైవేట్ టీచర్లు తదితరులున్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :





రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఆదివారం మండలంలోని వెన్నంపల్లి, జాఫర్‌ఖాన్‌పేట, ఇదులాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు పూర్తిగా శుభ్రపరిచి తీసుకురావాలన్నారు. 17 శాతం, అంతకన్నా తక్కువ తేమ ఉండేలా చూసుకువాలన్నారు. వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సెంటర్ నిర్వాహకులు తడిసిన ధాన్యాన్ని వేరే ప్రత్యేక లారీలో పంపించేలా చూడాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కొనుగోలు సెంటర్లో కానీ రైస్ మిల్లులో కానీ వడ్ల గింజ కట్టింగ్ కాకుండా చేస్తున్నామన్నారు. సన్న వడ్లు సాగు చేసుకున్న ప్రతి రైతుకు క్వింటాలకు 500/- బోనస్ చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గజవేణ సదయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కూనారం సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, నాయకులు ఎండి సజ్జు, డొంకన మొగిలి, శ్రావణ్, తిరుపతి, బంగారు రమేష్, మాదాసు సతీష్, రమేష్, శ్రీనివాస్, రాజయ్య, మోహన్‌రెడ్డి, హరీష్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ పాలకుల బాధ్యతల స్వీకారణ

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి సభ్యులు ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ ఇంచార్జ్ కార్యదర్శి ప్రేమ్ సమక్షంలో చైర్మన్‌గా రామిడి తిరుపతిరెడ్డి బాధ్యతలు చేపట్టగా, వైస్ చైర్మన్‌గా సబ్బని రాయమల్లు, డైరెక్టర్లు కలవేణ రాజయ్య, దొమ్మటి రాజయ్య, కదురు మల్లయ్య, ఎనగంటి రవి, సలిగంటి రామచంద్రం, ఎండి అబ్దుల్ రసూల్, దోబిల సంపత్, కోమల మల్లమ్మ, దాగేటి రాంచంద్రం, కూనారం రమేష్, శివనాత్రి కిషోర్, నార్ల విజయలు బాధ్యతలు చేపట్టారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ పాలక మండలిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్‌తో పాటు పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలు వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని, తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కరించేందుకు పాటుపడతామన్నారు. మార్కెట్ అభివృద్ధికి రైతులు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య, మాజీ



జడ్పిటిసి లంక సదయ్య, స్థానిక సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, సర్పంచులు తుల మనోహార్‌రావు, దేవేందర్‌రావు, ఓరుగంటి కొమురయ్య, మాధాసు సతీష్, ఆరెల్లి రమేష్, మాజీ ఎంపీటీసీలు మొగిలి, సదానందం, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విధ్యార్థినీలు

ఎలిగేడు, ప్రభాతవార్త :





హుజురాబాద్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 కబడ్డీ పోటీల్లో బాలిక విభాగంలో ఎలిగేడు జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో సెవెంత్ క్లాస్ విద్యార్థిని శివరాత్రి సంజన, ధూళికట్ట జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో నైన్త్ క్లాస్ విద్యార్థిని భూసారపు వైష్ణవులు కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎలిగేడు కాంప్లెక్స్ హెచ్‌ఎం గంద్ర దేవేందర్‌రావు, ఫిజికల్ డైరెక్టర్ కన్నా ప్రణయ్ కుమార్, ధూళికట్ట ప్రధానోపాధ్యాయుడు బి.సదయ్య, ఫిజికల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, గ్రామస్థులు అభినందించారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికై పాఠశాలలకు పేరు తీసుకురావాలని పలువురు కోరారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## గ్రంథాలయయ చైర్మన్ అంతటి అన్నయ్యకు సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఇటీవల పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు, డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య గనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని కౌన్సెలర్ కొలిపాక సుజాత, లావణ్య నాగరాజు, తలారి శంకర్, వేల్పుల రాజ్‌కుమార్, మంచి నీళ్ల భాస్కర్, తిరుపతి, చిలగాని రాజేష్, రమేష్ తదితరులున్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సుగ్లాంపల్లి 1వ వార్డులో అబివృద్ధి పనులలో టియుఎఫ్‌ఐడిసి 20లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, పన్నాల రాములు, సంతోష్ రావు, కౌన్సెలర్ పసడ్ల మమత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## యాదవ యువజన సంఘం అధ్యక్షులుగా ప్రవీణ్

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన గిరవేన ప్రవీణ్ యాదవ్ ఇటీవలే అఖిల భారత యాదవ యువజన సంఘం మంథని నియోజకవర్గ అద్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకోని ప్రవీణ్ యాదవ్‌ను మంథని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సన్మానించారు. కాగా అఖిల భారత యాదవ యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రవీణ్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతన్నల ఉసురు పోసుకోవద్దు

...బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కస్తాల వెంకన్న

**చండూరు రూరల్,3నవంబర్,ప్రభాతవార్త:** ఎద్దేడ్చిన యవసం రైతు ఏడ్చిన రాజ్యం ముందల బడదు అన్న సత్యాన్ని విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల ఉసురు పోసుకోవద్దని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కస్తాల వెంకన్న, మండల అధికార ప్రతినిధి బొడ్డు సతీష్‌గౌడ్‌లు ఓ సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికే తమ అసమర్థ పరిపాలనవల్ల పండుగలాంటి వ్యవసాయం దండుగగా మారి రైతన్నలు విలవిలలాడుతున్నారన్నారు.6 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని అబద్దపు మాటలు చెప్పి నేటికీ 300రోజులు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను నిట్టనిలువునా ముంచే ప్రయత్నం చేస్తున్నదని వారు ఎద్దేవా చేశారు.రోజుకో మోసపూరిత ప్రకటన చేస్తూ రుత రుణమాఫీలో మోసం, రైతుబంధు ఇవ్వకపోడం,తుదకు పండించిన పంటను కూడా కొనుగోలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు.అబద్దపు మాటలతో పరిపాలన చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని వారు తెలియజేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన వట్టి మాటలు కట్టిపెట్టి ప్రజల కోసం ,వారి అవసారాలు తీర్చేవిదంగా ,ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని వారు హితవు పలికారు.ఇప్పటికే





కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు పూర్తిగా నష్టపోయి అన్నదాతలు అతలాకుతలం అవుతుంటే వచ్చిన కొద్దిపాటి పంటను కూడా కొనుగోలు చేయకుండా ఈ ప్రభుత్వం సిసిఐ,ఐకెపి కేంద్రాలను ఇరవై రోజల క్రితమే ప్రారంభించి కొనకుండా కాలయాపన చేస్తుందని,పేరుకే కొనుగోలు కేంద్రాలు అట్టహాసంగా ప్రారంభం చేసి ఇప్పటివరకు కొనుగోలు చేపట్టకపోవడం మూలంగా రైతులు కళ్లాలవద్దే పడిగాపులు కాస్తూ అవస్థలు పడుతున్నారని ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తడిసిన ధాన్యంతో సహా పూర్తిగా కొనుగోలు చేసి అన్నదాతను ఆదుకోవాలని వారు కోరారు.


# అడవిలో అన్నదాత

..ఆకలి దప్పికలను ఆదుకోని అధికారులు

...నామమాత్రంగా వడ్ల కొనుగోలు సూచికలు ఏర్పాటు చేసిన అధికారులు



**మర్రిగూడ,3నవంబర్,ప్రభాతవార్త:** జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాన్ని ఎట్టకేలకు చర్లగూడ ప్రాజెకక్టు కెనాల్ ఆనుకొని ఉన్న వ్యవసాయ భూమిలో నట్టడవిలో అధికారులు ఏర్పాటు చేశారు.మర్రిగూడ మండల పరిధిలో ఉన్న గ్రామాలు ఇక్కడికి వచ్చి కొనుగోలు చేయాల్సిన అవసరం కోసం ప్రారంభించి చేతులు దులిపేసుకున్నారు.అయితే దురదృష్టవశాత్తు రైతన్నలు వరి ధాన్యం ఆరబెట్టుకొని రాత్రిపూట బిక్కుబిక్కుమంటూ ఎలాంటి కాపలా లేకుండా గడుపుతున్నారు.కాగా ముఖ్యంగా మర్రిగూడ మండల కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల రైతులు ఇక్కడికి ఉదయంనుంచి సాయంత్రంవరకు వచ్చి వరి ధాన్యాన్ని ఆరబెట్టుకునే సమయంలో కనీసం తప్పిక కోసం నీళ్లు కూడా




ఏర్పాటు చేయలేదని రైతులు, మహిళలు వాపోతున్నారు.ఆదివారం కావడంతో కనీసం అధికారులు కన్నెత్తైనా చూడకపోవడం మరీ విడ్డూరంగా ఉందని రైతన్నలు వాపోయారు.జిల్లా అధికారుల మెప్పుకోసం మెయిన్ రోడ్డుపై సూచికను అమర్చారే తప్ప రైతుల బాగోగులను చూడటంలో మండలానికి సంబందించిన అధికారులు మాత్రం కనుచూపు మేరలో కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది.మహిళలు చిన్నపిల్లలతో సహా ,రైతులు,వృధ్దులు అక్కడికి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు కనీసం త్రాగు నీరు లేక తిండి తిప్పలు లేక అవస్థలు పడ్డామని పలువురు గ్రామాల రైతులు వాపోయారు. జిల్లా అధికారులు స్పందించి ముఖ్యంగా మండల సంబందించిన అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ రైతులకు తగు సహాయాలు చేయాలని మండల ప్రజలు రైతులు కోరుకుంటున్నారు.

## స్వాముల అన్నదాన రూము ప్రారంబోత్సవం

...లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

...కాంగ్రెస్ జిల్లా పులిమామిడి నర్సింంహారెడ్డి

**మర్రిగూడ,3నవంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామంలో హనుమాన్ భక్తుల కోరిక మేరకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పులిమామిడి నర్సింహారెడ్డి, మండల నాయకులు ఏడుదొడ్ల కృష్ణారెడ్డిలు తమ సొంతఖర్చులతో 1 లక్ష 35వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన స్వాముల సన్నిధానం అన్నదాన షెడ్‌ను ఆదివారం నర్సింహా



రెడ్డి ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుగండ్లపల్లి గ్రామాభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. అనంతరం గ్రామం లోని లబ్దిదారులకు మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆంజనేయ, శివ స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

## తేమ పేరుతో కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలి

**చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:** ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి నల్లగొండ జిల్లాలో ఇటు వరిధాన్యం,అటు పత్తి పంట పూర్తిగా తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ,తేమ పేరుతో కాలయాపన చేయకుండా రైతులు పండించిన పంటలను వేగవంతంగా కొనుగోలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకటేశ్వర్లు సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఆదివాంర చండూరు,నాంపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌లను, అదేవిదంగా పత్తి పంటలను కాసాల సందర్శించి పరిశీలించారు.అనంతరం గుండ్రపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌ల్లో ఇక్కడి రైతులతో కలిసి ఆయన మాట్లాడారు.జిల్లాలో వరి,పత్తి కొనుగోలు కేంద్రాలను అధికారులు అట్టహాసంగా ప్రారంభించారేకానీ కొనుగోలు మరిచారన్నారు.



## ఆక్యుపంచర్ ఉచిత వైద్యం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

***నకిరేకల్ 03 ప్రభాతవార్త***

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐకెపి సెర్ఫ్ ఉద్యోగుల (జెఎసీ) మరియు ఆనందో బ్రహ్మాయోగ మండలి వారి ఆధ్వర్యంలో ఆక్యుప్రెజర్, ఆక్యుపంచర్ వైద్యంపై నిర్వహించిన ఉచిత అవగాహన సదస్సు మరియు చికిత్స కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజర్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ చైర్మెన్ చెవిగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, నాలుగవ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మురారిశెట్టి కృష్ణమూర్తి, పండల రాఘవరెడ్డి, టీచర్ చర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో...మర్రిగూడ బస్టాండ్

...మర్రిగూడ బస్టాండ్ పేరెత్తితేనే హడలెత్తిపోతున్న ప్రయాణికులు

...బస్టాండ్ మరమ్మత్తుపై అధికారుల చర్యలు ఆమడ దూరమేనా...



**మర్రిగూడ,3నవంబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ ఆర్టీసి బస్టాండ్ మరమ్మత్తుల చర్యలు చేపట్టడంలో అధికారులు ఆమడ దూరంలోనే వ్యవహరిస్తున్నారనేది ఇక్కడి పరిస్థితి చూస్తే అర్థమవుతోంది.తెల్లవారు జామున మొదలుకొవని రాత్రి పొద్దు పోయేవరకు బస్టాండ్‌లో హైద్రాబాద్, నల్లగొండ ,మిర్యాలగూడ,దేవరకొండ ,మాల్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల వెతలు చెప్పనలవికానివి.మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్‌ను గత ప్రజా ప్రతినిధులు మరమ్మత్తులు చేయడంలో అలసి పోయారు. చినుకు పడిందా బురదమయం.గుంటలు ఏర్పడి నీరు నిల్వ ఉండటంతో ప్రయాణికులు కనీసం బస్సు పై వెళ్లాలనుకున్న పరిస్థితి కడు హీనంగా మారింది.కనీసం సాధార మరమత్తులు చేపట్టి అధికారులు వాహన చోదకులకు, ప్రయాణికులకు తగు సౌకర్యం కల్పించేవిదంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు,ప్రయాణికులు ఆర్టీసి సంబందిత అధికారులను ,ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

...స్ఫూర్తి ఫౌండేషన్



**నాంపల్లి,3నవంబర్,ప్రభాతవార్త:**నాంపల్లి మండల కేంద్రంలో తల్లిదండ్రులను కోల్పోయి,అనాథలుగా మారి ఆర్థిక ఇబ్బందులతో దీన స్థితిలో ఉన్న ముగ్గురు పిల్లలకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయం సహాయం అందించారు.నాంపల్లి మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన పల్లేటి మహేష్,యాదమ్మ దంపతులు అనారోగ్య కారణాలవల్ల మరణించారు. వారికి ముగ్గురు సంతానం.వారి చదువులు, జీవనం దీన పరిస్థితిని ప్రభుత్వ ఉపాద్యాయులు ,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ హైద్రాబాద్ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీవ్యాల్‌కి వివరించారు. వెంటనే స్పందించిన ఆయన ఇంటర్మీడియట్ చదువుతున్న పూజ,10వ తరగతి చదువుతున్న పవన్ ,7వ తరగతి చదువుతున్న జయంత్‌లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువులు కొనసాగించడానికి ,నిత్యావసర సరుకులకోసం ప్రతి నెల రూ.10 చొప్పున 7 నెలల వరకు 70వేల రూపాయలను అందిస్తామని హామి ఇచ్చారు.కాగా ఈ నెల సహాయం 10 వేల రూపాయలను స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీవ్యాల్ ఆదివారం ఉపాద్యాయులు ,సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ,పిల్లల బంధువులు దామెర దేవేందర్,సందె తిరుమలయ్యల ఆధ్వర్యంలో పిల్లలకు అందజేశారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:




దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వేములవాడ ప్యాక్స్ చైర్మన్ కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మల్రిపల్లి, చెక్కపల్లి, నమిలి గుండుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులకు ఎల్లప్పుడు సహకార సంఘాలు అండగా ఉంటాయని, పండించిన ధాన్యాన్ని రైతులు అమ్మడానికి ఇబ్బందులు పడకుండా సొసైటి సంఘాలు కొనుగోలు చేస్తున్నాయని అన్నారు. ప్యాక్స్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరిధాన్యాన్ని తడవకుండా రైతులు చూసుకోవాలని, వరి ధాన్యం కోసం కవర్లను అందజేస్తున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

**- రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పెంటయ్య**

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు, చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోస్తున్నారని, తద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రకృతికి భయపడి కొంత మంది రైతులు తక్కువ ధరకే దళారులకు ధాన్యాన్ని అమ్ముతూ నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అలాట్మెంట్ ఇవ్వలేదని అన్నారు. దేవుళ్ల మీద ప్రమాణం చేసి ముఖ్యమంత్రి రుణ మాఫీ చేస్తామని మాట తప్పారని అన్నారు. వెంటనే రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేసి, రైతు భరోసా నిధులను విడుదల చేయాలని అన్నారు. రైతులను కన్నీరు పెట్టించిన ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని, లేకపోతే పెద్ద ఎత్తున రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## రైతు సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని, రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేటికీ కొనుగోలు చేయకపోవడం శోచనీయమని బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన చందుర్తిలో మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని నెల రోజులైనా తూకం వేయకపోవడం బాధాకరమని అన్నారు. రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీలను కూడా అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకొని, రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. అలాగే ప్రతి రైతుకు రుణ మాఫీని వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని అన్నారు.

## బండపల్లిలో ఎల్ఓసి పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన హంకాళి సుమశ్రీకి 1.25ఎల్ఓసిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. సుమశ్రీ అనారోగ్యంతో బాధ పడుతుండగా, విషయాన్ని స్థానిక నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వైద్యం కోసం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్కు మల్లారెడ్డి, ఏనుగుల లచ్చి రెడ్డి, కటుకం మల్లేశం, ఎండి.అజీమ్, కుమ్మరి స్వామి, కుమ్మరి దయాకర్, బింగి ఆనందం తదితరులున్నారు.

## సహస్ర లింగాల ఆలయంలో మధ్యాహ్న హారతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామంలోని పొలాస సహస్ర లింగాల ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్ ఆధ్వర్యంలో మధ్యాహ్న హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుల సమక్షంలో మంత్రోచ్చరణల మధ్య మహిళల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులను ఇచ్చారు. అనంతరం వేద బ్రాహ్మణుల ఆశీర్వాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ ధర్మ సమాజ్‌పార్టీ సమ్మేళనం

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం పలు గ్రామాల నుండి కెబిఆర్ ఫంక్షన్ హాల్,ఆదిభట్ల,హైదరాబాద్‌లో నిర్వహించే ధర్మ సమాజ్ పార్టీ ప్లీనరీ సమావేశానికి అండ్ డిఎస్‌పి నాయకుల మహా సమ్మేళనా కార్యక్రమానికి హాజరవ్వడానికి పీడితుల పక్షాన (బిసి,ఎస్సీ,ఎస్టీ ప్రజల) తరపున తరలివెళ్తున్న ధర్మపురి నియోజకవర్గ, బుగ్గారం,పెగడపల్లి,గొల్లపల్లి, వెల్గటూర్,మండలాల నాయకులు,దూడ తిరుపతి, అరుణ్,పోశరాజు, అభిషేక్,విష్ణు,పూర్ణచందర్,మదు,ప్రదీప్,తదితరులు.



# వేములవాడ వార్త

## శివ మార్కండేయ ఆలయానికి లక్ష 35 వేలు విరాళం అందించిన వెంకటేశం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

శివ మార్కండేయ దేవాలయ పునర్నిర్మాణంలో ఆంజనేయ స్వామి గుడి గర్భాలయ పాలరాతి కోస 1,35,000/- ఒక లక్ష ముప్పై ఐదు వేల రూపాయలు రేణిగుంట వెంకటేశం విరాళంగా అందజేశారు. వెంకటేశంతో పాటు వారి కుటుంబ సభ్యులను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో మరిన్ని ఉన్నతమైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం, ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజ్, కోశాధికారి బేతు భాస్కర్, ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేష్, దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి చిన్న చిన్నయ్య, పిన్నంశెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. ధర్మగుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. దాదాపు 50వేల పై చిలుకు భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## దళారులకు కాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్మాలి

వేములవాడ, ప్రభాతవార్త.

దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి, రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వేములవాడ ప్యాక్స్ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మల్రిపల్లి, చెక్కపల్లి, నమిలిగుండుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ సహకార సంఘాలు అండగా ఉంటాయని, పండించిన ధాన్యాన్ని రైతులు అమ్మడానికి ఇబ్బందులు పడకుండా సొసైటీ సంఘాలు కొనుగోలు చేస్తున్నాయని అన్నారు. ప్యాక్స్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి ధాన్యాన్ని తడవకుండా రైతులు చూసుకోవాలని, వరి ధాన్యం కోసం కవర్లను అందజేస్తున్నట్లు తెలిపారు.

## పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఆదివారం ఐదుగురిపై పిచ్చి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గ్రామంలోని నేదూరి రమేష్, గడ్డం పుష్పవ్వ, గోపి ప్రకాష్‌తోపాటు మరో ఇద్దరిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. గాయపడ్డ వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మౌటం సంపత్**

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మౌటం సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణవాదుల సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలను ఈ కార్యక్రమంలో గుర్తుకు తెచ్చారు. తెలంగాణ రాష్ట్రం కోసం అనేక అటుపోట్లను ఎదిరించి కులం, మతం, పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రమే ఎజెండాగా అనేక పోరాటాలు చేసి తెలంగాణ గురించి జైలు పాలై, కేసుల పాలై అనేక సంవత్సరాలు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉద్యమకారులు అనేక కష్టనష్టాలను ఓర్చుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ముఖ్యంగా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను ఇప్పుడు ఈ గవర్నమెంట్ ఆరు గ్యారంటీలు ఇచ్చి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిందని సంపత్ వివరించి చెప్పారు. ఈ ఆరు గ్యారంటీలో ఒక గ్యారంటీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీని త్వరగా నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 9వ తేది శనివారం రోజున ఉద్యమకారుల కార్యచరణ, సమావేశం కమిటి ఎన్నిక ద్వారా ఉద్యమకారులు అందరూ కూడా తమ కోర్టు కేసుల వివరాలను మండల కమిటికి తెలియజేయాలని ప్రోత్సహించారు. ఈ సమావేశంలో పేరాల సంపత్ రావు, మోకిట ప్రసాద్, తుమ్మ శోభన్ బాబు, శనిగరపు సాంబయ్య, జేరిపోతుల రమేష్, దమ్మల సదానందం, నక్కిర్త ఓదెలు, దొడ్డపాటి సారయ్య, పాక కుమారస్వామి, కుక్కల రవి, ఇంజపురి రాజేందర్, దేవుని శ్రీనివాస్, దొడ్డిపాటి పోచాలు, జేరిపోతుల లక్ష్మీనారాయణ, మండ అశోక్, గూడూరు ప్రసాద్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కార్మికులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తొలగించండి..

**-తాజామాజీ ఎంపీటీసి చిందం మహేష్**


రామగిరి-ప్రభాతవార్త



ఆర్జీ-3 ఏరియా సెంటినరికాలనీలో గత కొంత కాలంనుండి నీటి సమస్య ఏర్పడిందని పన్నూరు తాజామాజి ఎంపీటీసి చిందం మహేష్ అన్నారు.గోదావరిఖని నుండి 8వ కాలని పంప్‌హౌజ్ మీదుగా సెంటినరికాలనీకి నీళ్ళు రావల్సి ఉండగా పంపులు,మోటర్లు మొరాయించడంతో నీళ్ళు రాక సెంటినరీకాలనీ లోని కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం వాటర్ ట్యాంకల ద్వారా నీటి సరఫరా చేస్తున్నప్పటికి అవి సరిపోకపోవడమే కాకుండా,పైన క్వార్టర్స్ లో ఉన్న వారికి బిందెలతో, బకెట్లతో నీళ్ళు మోయడం తో మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు వస్తున్నాయని మండి పడ్డారు. ముఖ్యంగా మహిళలకు నీటి సమస్య తల నొప్పిగా మారిందన్నారు. ఇప్పటికైనా జీఎం స్పందించి సెంటినరీ కాలనీలో ఉన్నటువంటి నీటి సమస్యను పరిష్కరించాలని పన్నూరు తాజా మాజీ ఎంపీటీసి చిందం మహేష్ ఆర్జీ-3 జీఎంను పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## సిఎం, మంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రకటన చేయడం పట్ల ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్ర పటాలకు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బక్కతట్ల కుమార్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సింగనవేణ సదయ్య యాదవ్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు పెగడ కుమార్ యాదవ్, బక్కతట్ల వినీత్, చుంచు లింగయ్య, సింగనవేన సమ్మయ్య, తాత రాజయ్య, పాశం రవీందర్ యాదవ్, పాశం మొగిలయ్య యాదవ్, ఘనవేన భూమయ్య యాదవ్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు


వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 - 2000వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఇటీవల అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోగా అందులో ఇటీవల మరణించిన తోటి విద్యార్థుల ఆర్థిక పరిస్థితులపై ఆలోచించుకొని అప్పటి విద్యార్థి అయిన మండలంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల బాపురావు ఇంటికి ఆదివారం పూర్వ విద్యార్థులు చేరుకొని కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకొని పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీల కుమార్, ఉయ్యాల రాజు, గెల్లు కుమార్, సమ్మన్న, మహమ్మద్, అమర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర కళాకారున్ని సన్మానించిన శ్రీనుబాబు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన చిత్ర కళాకారుడు కొత్తూరి మోహన్ ను కాంగ్రెస్ నేత, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆదివారం ఘనంగా సన్మానించారు.రామగిరి ఖిల్లా పర్యటన సందర్భంగా బేగంపేట గ్రామంలోని చౌరస్తా వద్ద బొజ్జ శ్రీనివాస్ టైలర్ షాపు వాల్ పైన కీ.శే దుద్దిళ్ళ శ్రీపాదరావు చిత్రపటాన్ని చిత్రీకరించినదుకు ఆర్టిస్ట్ కొత్తూరి మోహన్ ను శ్రీనుబాబు అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కంగ్రెస్ పార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గా నగర్ పార్క్‌లో శ్రమదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ దుర్గానగర్ లే అవుట్ కాలనీలో అధ్యక్షులు తూముల రాజేశ్వర్ రావు అధ్యక్షతన ఆదివారం పార్క్ లో శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ బాటిల్స్ ను తొలగించారు. ప్లాస్టిక్, చెత్త రహిత, పరిశుభ్రతే ధ్యేయంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పిఎస్.అమరేందర్, అధ్యక్షులు తూముల రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, చందా రాజేశ్వర్ రావు, సురేష్ పటేల్, ప్రధాన కార్యదర్శి జక్కుల నారాయణ, సహాయ కార్యదర్శి సాంస్కృతిక కార్యదర్శి రెడ్డి రవీందర్, కోశాధికారి పోకల ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు బాలసాని స్వామి గౌడ్, బంక రామస్వామి, తూముల అశోక్ రావు, ఇనగంటి సత్యనారాయణ రావు, జి.నాగేశ్వర రావు, సిహెచ్.తిరుపతి, అంబాల రాజయ్య, మల్లేశ్వర్ రావు, కేశవ నాయక్, సదానందం, డి.జనార్ధన్, వై.శ్రీనివాస రావు, దామోదర చార్యులు తదితరులున్నారు.

# మంథని వార్త



## మార్కెటింగ్ ఉద్యోగుల పెన్షన్ దారుల అధ్యక్షునికి సన్మానం

మంథని - ప్రభాతవార్త



ఉమ్మడి కరీంనగర్ జిల్లా మార్కెటింగ్, మార్కెట్ ఉద్యోగుల పెన్షన్‌దారుల అధ్యక్షుడు సయ్యద్ సిరాజోద్దీన్‌ను ఆదివారం మంథనిలో చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించారు. మార్కెటింగ్ , మార్కెట్ ఉద్యోగుల పెన్షన్ దారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరికి ఆదర్శంగా నలుస్తున్న సిరాజోద్దీన్ మంథనికి వచ్చిన సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు గోటికార్ కిషన్,, రావికంటి సుభాష్, కొమురోజు మారుతి, కావేటి సమ్మయ్య ఆయనను శాలువతో సన్మానించారు.

## భాధిత కుటుంబాలను పరామార్శించిన శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భాదిత కుటుంబాలను ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు ఆదివారం పరామార్శించారు. మండలంలోని ఎక్లాస్‌పూర్, నాగారం, సూరయ్యపల్లి, ఖానాపూర్, ఆరెంద, మంథని పట్టణంలో వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను పరామారి ్శంచి వారికి భరోసా అందించారు. ఆయన వెంట మండల పార్టీ అద క్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్, ముత్తారం పార్టీ అధ్యక్షుడు బాలాజీ, కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి

రామగిరి-ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన,స్వయంభు ఆలయంగా పేరొందిన ఆదివరాహ స్వామి పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం పర్వంలో భక్తులతో కిటకిటలాడింది.ఈ ఆదివరాహ స్వామి క్షేత్రానికి ప్రతి ఆదివారం భక్తుల సంఖ్య అధికరంగా ఉంటుంది.ఇందులో కార్తీక మాసం కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది.ఈ కార్తీక మాసంలో ఆదివరాహ స్వామి క్షేత్రంలో ఇక ప్రతినిత్యం భక్తుల సందడితో కిటకిటలాడనుంది.అలాగే మండలంలోని ఇతర దేవాలయాల్లో కూడా కార్తీక మాసంలో భక్తజనుల సందడి నెలకొననుంది.



## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్ ప్రభాతవార్త :*

వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆదివారం మడికొండలో హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



## కుమార్‌గౌడ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, నవంబరు 3 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈమేరకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదివారం కుమార్‌గౌడ్‌కు శాలువా కప్పి బోకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తనను బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జిగా నియమించడంతో తనపై బాధ్యత పెరిగిందని, మండలంలో పార్టీ మరింత అభి వృద్ధి చెందేందుకు తన వంతు కృషిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## దేవాదుల పైపు లీకేజీ.. ఎగసిపడ్డ నీరు

**- అధికారుల నిర్లక్ష్యం వల్ల భారీ మొత్తంలో నీరు వృదా**

**- పట్టించుకోని దేవాదుల అధికారులు**

**- పంట పొలాల్లోకి నీరు చేరడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 03ః



శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామ శివారులోని సున్నపురాళ్ల గడ్డ సమీపంలో దేవాదుల పైపులైన్ లీకేజీ అయి సుమారు 100 మీటర్ల ఎత్తులో నీరు ఎగసిపడుతోంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవాదుల అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో లీకేజీలు తరచూ జరుగుతున్నాయని వాపోయారు. ఈ లీకేజీ వల్ల వరి పంట పొలాల్లో భారీగా నీరు చేరి పంట నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు పైకి ఎగసిపడుతుంటే పక్కనే 220 కెవి విద్యుత్ తీగలు ఉన్నాయని, దీనివల్ల భయంతో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ఉన్నామని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి రేపో మాపో పంట చేతికి వచ్చే సమయంలో పంట పొలాల్లో నీరు చేరి కోత కోసేందుకు అణువుగా లేకుండా పోతుందని తమ బాధను వెళ్లబోసుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే నష్టం జరిగిన పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరారు. సంబంధిత ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేనందున ఈ లీకేజీ కారణమైందని, వెంటనే నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు చేపట్టాలని రైతులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# పార్టీలు మారడంలో మెరుపువీరుడు కడియం..!

**- బిడ్డ రాజకీయ స్వలాభంకోసమే కాంగ్రెస్‌లోకి**

**- రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పథకానికి సూత్రధారే కడియం**

**- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పూటకో పార్టీ మార్చడంలో మెరుపువీరుడు హ్యాట్రిక్ సాధించిందు కడియం శ్రీహరి అని, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. జనగామ జిల్లాకేంద్రంలోని యశ్వంతాపూర్ గ్రామంలోగల బీఆర్ఎస్ జిల్లాపార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ కేటీఆర్‌పై కడియం శ్రీహరి చేసిన నిరాధారమైన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కడియం శ్రీహరి పూటకో పార్టీ మార్చడంలో మెరుపువీరుడు హ్యాట్రిక్ సాధించాడు అని, టీడీపీ నుంచి బీఆర్ఎస్‌పార్టీకి బీఆర్ఎస్ పార్టీనుంచి ఈరోజు కాంగ్రెస్‌పార్టీలోకి మారిన హ్యాట్రిక్ వీరుడు అని ఎద్దేవాచేశారు. నమ్మిన ఎన్‌టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ లకు వెన్నుపోటు పొడిచిన మహాఘనుడు కడియం శ్రీహరి అని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ జెండాపై గెలిచిన కడియం శ్రీహరి బిడ్డ రాజకీయ స్వలాభం కోసం, వందకోట్లకు అమ్ముడుపోయిన దుర్మార్గుడు కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్లారని ఆరోపించారు. కేసీఆర్‌కు ప్రపంచంలో ఎవరూ చేయలేని నమ్మకద్రోహాన్ని కడియం శ్రీహరి మూటగట్టుకున్నారన్నారు. కేసీఆర్ ఆస్తులు ఎంతా అని అడుగుతున్న కడియం శ్రీహరి 1992కు ముందు ఎన్ని ఆస్తులు ఉన్నాయో చెప్పాలని ఈసందర్భంగా రాజయ్య డిమాండ్‌చేశారు. పదినెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్‌ప్లాఫ్ అయ్యిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఓ వైపు బీఆర్ఎస్ కార్యకర్తలను మోసం చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా ఉంటున్న సింగపురం ఇందిరను తొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పతనం కావడానికి కడియం శ్రీహరే సూత్రదారి అవుతాడన్నారు. త్వరలోనే పార్టీ ఫిరాయించిన స్థానాల్లో ఉప ఎన్నికలు రానున్నాయని, ఆ ఎన్నికల్లో కడియం శ్రీహరి చిత్తుగా ఓడిపోవడం ఖాయమని తాటికొండ రాజయ్య ధీమా వ్యక్తంచేశారు. ఇకపై కేటీఆర్, కేసీఆర్‌పై విమర్శలు చేస్తే ఖబడ్దార్ అని, టీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గంలో తిరగకుండా చేస్తారని ఈసందర్భంగా రాజయ్య హెచ్చరించారు. సమావేశంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ సభలోను ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయాలి

**బీఆర్ఎస్ సర్వాపూర్ గ్రామ కమిటి అద్యక్షుడు సుధాకర్**

నడికూడ,ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల గ్రామ సభలో ఎంపిక చేయాలని నడికూడ మండలం సర్వాపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షుడు దండు సుధాకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో కొత్తగా ఏర్పడిన తర్వాత ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే దిశలో అడుగులు వేస్తుందని అట్టి ఇండ్లను స్తానిక ఎమ్మెల్యే అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ఎంపిక చేయాలన్నారు.కాని స్తానిక నాయకులు ఇండ్లను ఆసరాగా చేసుకొని ఆమాకయ ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు.రాజకీయ పార్టీలకు అతీతంగా కార్యకర్తలకు కాకుండా నిజమైన నిరుపేదలకు ఇండ్లు కెటాయింపు జరగాలంటే గ్రామ సభల ద్వారానే ఎంపిక జరగాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా జరగకపోతే నిరుపేదల పక్షాన నిలబడి ఇండ్ల పంపిణీలో నిరుపేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆయన అన్నారు.

# ఉపాధ్యాయులు ఈనెల6లోపు నమోదు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 3 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదు చేసుకునే అర్హతపై ఉపాధ్యాయులకు జీఓ నెం.49లో గుర్తింపు పొందిన విద్యాసంస్థల జాబితా ఇవ్వడం జరిగిందని, దీనిలో ఎవరు అర్హులయ్యారో వివరంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత, విజ్ఞాన, వాణిజ్య, ప్రొఫెషనల్, టెక్నాలజికల్ కళాశాలలు (ఉదాహరణకు నల్సార్, ఐఎస్‌బీ, ట్రిపుల్‌ఐటీ, నిఫ్ట్ విశ్వవిద్యాలయ కళాశాలలు) ఉన్నాయన్నారు. ప్రభుత్వం గుర్తించిన అన్ని ప్రభుత్వ సంస్థలు కింది కేటగిరిలలో ఉన్న విద్యాసంస్థల వివరాలు ఉన్నాయి.. ఉన్నత పాఠశాలలు, ప్రత్యేక పాఠశాలలు(మందకృత్తి, మానసిక వికలాంగులు, దృష్టిలోపాలు ఉన్నవారు, శారీరక వికలాంగులు, సంస్కార పాఠశాలలు, ప్రాచీన పాఠశాలలు), పండిట్ శిక్షణ కళాశాలలు, భౌతిక విద్య కళాశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రాచీన కళాశాలలు, సంస్కృత కళాశాలలు, ప్రగతిశీల సంస్కృత పాఠశాలలు, జిల్లా విద్య, శిక్షణ సంస్థలు, ఏకీకృత విద్యా పాఠశాలలు, సంగీత, నృత్య కళాశాలలు, వృత్తి సంబందిత జూనియర్ కళాశాలలు, ప్రాచీన ఉన్నత పాఠవాలలు, అరబిక్ ఉన్నత పాఠశాలలు, అరబిక్ కళాశాలలు, జవహర్ నవోదయ విద్యాలయాలు, తెలంగాణరాష్ట్ర రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ, తెలంగాణ సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ పర్యవేక్షణలోని విద్యాసంస్థలు, అలాగే పాలిటెక్నిక్ కాలేజీలు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు, రాష్ట్ర మోడల్ పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ఆంగ్లో ఇండియన్ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఈనెల 6వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు

**-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఘనస్వాగతం**

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త ః

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి అనసూయ సీతక్కలు మడికొండకు చేరుకోగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావిణ్య, డాక్టర్ సత్యశారద, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిదులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె డాక్టర్ నిఖితారెడ్డి-డాక్టర్ అవినాష్‌రెడ్డిల వివాహానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద పుష్పగుచ్ఛాలను అందించి స్వాగతం పలికారు. మడికొండలోని సత్యసాయి గార్డెన్స్‌లో నిర్వహించిన డాక్టర్ నిఖితారెడ్డి-డాక్టర్ అవినాష్‌రెడ్డిల వివాహ వేడుకకు హజారైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంతులు నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆశీర్వాదాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలి





**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు**

**- అదనపు కలెక్టర్‌తో కలిసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం గోరంటాల, జగదాంబ తండా, రాజేశ్వర్‌రావునగర్, దమ్మన్నపేట, గజసింగవరం, ముస్తాఫనగర్ గ్రామాలలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్‌తో కలిసి కలెక్టర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన ధాన్యం సేకరణకు ఇప్పటికే 222 కేంద్రాలు ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యం రాకను గమనిస్తూ మరిన్ని కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఆయా కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం సరిగా ఉన్న ధాన్యం సేకరణ మొదలు పెట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300 ఉందని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు త్వరిగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వసంతలక్ష్మి జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసీల్దార్ లగిశెట్టి భూపతిలతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రామగిరి ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

**- దుద్దిళ్ళ శ్రీనుబాబు**



**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లాను ఆదివారం దుద్దిళ్ళ శ్రీనుబాబు సందర్శించారు. ఈ సందర్భంగా బేగంపేట లోని పెద్దమ్మతల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ప్రాచీన సంస్కృతి గల రామగిరి ఖిల్లాను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సహకారంతో ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సీనియర్ కాంగ్రేస్ నాయకులు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రామగిరి ఖిల్లా అభివృద్ధి కొరకు ఐదు కోట్ల నిధులు కెటాయించిందని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించాలి

**- తడిసిన ధాన్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి**


**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపి బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న వడ్లు కొనుగోలు ప్రారంభం కాకపోవడం బాధకరం విషయం అని కరీంనగర్ ఎంపి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోనుగోలు కేంద్రాలు 7572 వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన ఇప్పటికే 4598 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల నుండి తులం వడ్లును కొనుగోలు చేయాలేదని తెలిపారు. వడ్ల కుప్పలతో కొనుగోలు కేంద్రాలన్ని నిండిపోవడంతో స్థలం లేక వడ్లను తీసుకొచ్చి రైతులు రోడ్లపై రాశులగా పోస్తున్నారు. దిని వల్ల అటు రైతులకు ఇటు వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదని అన్నారు. దురద్రుష్టమేటంటే గత కోద్ది రోజులుగా కురిసిన వర్షాలతో పలు జిల్లలో వడ్లు తడిసిపోయాయి అని అన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యన్ని కొనుగోలు చేయాలని అన్నారు. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో వడ్లు తడిసిపోయాయి అన్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వడ్లు సైతం తడిసిపోవడంతో ఎక్కడ చూసిన ఎండబెట్టుకున్న కనబడుతుందని అన్నారు. వడ్లకు క్వింటాలకు 500 చొప్పున బోనస్ ఇస్తామని హామి ఇచ్చినప్పటికి సన్న వడ్లకు మాత్రమే బొనస్ వెళిక పెట్టడం సమాజసం కాదని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని మండల కార్యాలయాలకు వెళ్లి తహసీల్ధారకు బిజేపి శ్రేణులు వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు.

## నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

**- పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాత వార్త :** ప్రవేటు విద్యా సంస్థల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. అదివారం పట్టభద్రుల ఎమ్మెల్సి ప్రచారంలో గిద్దె పేరుమండ్ల స్వామి అలయ మైదనంలో వాకర్స్‌లో ముఖముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఎడ్యుకేషన్ పాలసి రానున్నదని దానికనుంగా కొన్ని మార్పులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానాన్ని అన్నారు. ప్రవేటు విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్ధుల స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్సిగా అశ్వీరాదించి భారి మోజరిటి అందించాలని కోరారు. రాష్ట్రంలో గత అరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకరావడం జరుగుతుందని నిరుద్యోగులకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364